


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక




సంపుటి: 5 సంచిక: 18, పేజీలు - 08

ఆదివారం, జూన్ 22, 2025 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati



## ఒక్క సీటుకు ఆరుగురు పోటీ

**- కాంగ్రెస్ పార్టీలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే టికెట్ లొల్లి**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం బైపోల్ సమరం అధికార కాంగ్రెస్ కు పంటినొప్పిగా మారింది. తియ్యాలన్నా కష్టమే, భరించాలన్నా కష్టమే అన్నట్లుగా ఉంది. జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అకాల మరణంతో ఉపఎన్నిక అనివార్యమైంది. అందుకే బరిలోకి దిగేందుకు ప్రధాన పార్టీలు ఇప్పటి నుంచి వ్యూహాలు మొదలుపెట్టాయి. కాంగ్రెస్ పార్టీలో మాత్రం సీటు లొల్లి ఆదిలోనే పీక్స్ కు చేరుకుంది. ఒకరు కాదు ఇద్దరు కాదు ఏకంగా అరడజను మంది కాంగ్రెస్ అభ్యర్థులు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే టిక్కెట్ కోసం లాబియింగ్ మొదలుపెట్టేశారు. తాజాగా ఆ పార్టీనేత అజారుద్దీన్ మరో అడుగు ముందుకేసి, బరాబర్ ఈసారి కూడా జూబ్లీహిల్స్ టిక్కెట్ నాదేనంటూ మీడియా ముఖంగా ప్రకటించేశారు. అజారుద్దీన్ గత ఎన్నికల్లో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మాగంటి గోపీనాథ్‌పై పోటీ చేసి ఓడిపోయారు. ఈసారి అలా కాదు గట్టిగా ప్రచారం చేస్తా, నేనే గెలుస్తానంటూ సీటు ప్రకటించకముందే స్వీట్లు పంచేస్తున్నారు. అజారుద్దీన్ వ్యాఖ్యలపై టిపిసిసి ఛీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పందిస్తూ అదేం కుదరదు. ఇంకా ఎమ్మెల్యే టిక్కెట్ ఎవరికివ్వాలో అధిష్టానం నిర్ణయం తీసుకోలేదంటూ అజారుద్దీన్ వ్యాఖ్యలను ఖండించారు. జూబ్లీహిల్స్ టిక్కెట్‌పై ఫిరోజ్ ఖాన్ కూడా మోజుపడ్డారు. నాకు సీటు ఇవ్వాలి. గెలిచి కాంగ్రెస్ సత్తా చూపిస్తానంటూ బహిరంగ ప్రకటనలు చేస్తున్నారు. నాంపల్లి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా గత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసి, ఓటమిపాలైన ఫిరోజ్ ఖాన్ జూబ్లీహిల్స్‌పై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. రేవంత్ కు సన్నిహితంగా ఉండే తనకే టిక్కెట్ కన్ఫామ్ అంటున్నారు. ఇదిలా ఉంటే పీజెఆర్ కూతురు విజయారెడ్డి సైతం జూబ్లీహిల్స్ సీటు కోసం వాయువేగంతో దూసుకుపోతున్నారు. ఖైరతాబాద్ కాంగ్రెస్ ఎమ్మెల్యేగా పోటీచేసి ఓటమిపాలైన విజయారెడ్డి, తన ప్రత్యర్థి దానం కాంగ్రెస్‌లోకి రావడంతో,

2లో..

### మేక్ ఇన్ ఇండియాతో

## చైనాకే లాభం

**- రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు**



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మేక్ ఇన్ ఇండియా కార్యక్రమం పూర్తిగా ఫెయిల్ అయిందని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. మేక్ ఇన్ ఇండియా వల్ల మనకంటే ఎక్కువగా చైనాకే లాభాలు వస్తున్నాయని ఆరోపించారు. మేక్ ఇన్ ఇండియా గురించి గొప్పలు చెబుతున్న ప్రధాని మోదీ దాన్ని నిజం చేయట్లేదని మండిపడ్డారు.

2లో..



## పాకిస్థాన్ గొంతు ఎండాల్సిందే

**- అదే జరిగితే పాకిస్థాన్‌కూ ముప్పు**

2లో..




## నా దృష్టిలో ఉక్రెయిన్ మొత్తం మాదే

2లో..




## సీసీటీవీ ఫుటేజ్

బహిర్గతపరచాలని డిమాండ్

2లో..



## ట్రంప్ యుద్ధం ఆపారన్న దాంట్లో నిజం లేదు

**- స్పందించిన మాజీ ఆర్మీ చీఫ్**

2లో..

## ప్రపంచ శాంతికి యోగా దిక్సూచి

**- విశాఖ యోగా డేలో ప్రధాని మోదీ**

- విశాఖలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొన్న మోదీ
- అంతర్గత శాంతి ప్రపంచ విధానంగా మారాలని ఆకాంక్ష
- ఆర్కే బీచ్‌లో మూడు లక్షల మందితో కలిసి ప్రధాని యోగాసనాలు

**విశాఖపట్నం (ప్రశ్న న్యూస్)** ప్రపంచం నేడు అనేక సంఘర్షణలు, అశాంతి, అస్థిరతతో సతమతమవుతున్న తరుణంలో యోగా శాంతి మార్గాన్ని నిర్దేశిస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. విశాఖపట్నంలో శనివారం ఉదయం జరిగిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ జాతీయ కార్యక్రమంలో ఆయన

2లో..



## అందరి సహకారంతో రెండు గిన్నిస్ రికార్డులు

**- యోగాంధ్ర నిర్వహణపై చంద్రబాబు సంతృప్తి**

- విశాఖలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా యోగాంధ్ర-2025
- కార్యక్రమం గ్రాండ్ సక్సెస్ కావడంపై సీఎం చంద్రబాబు హర్షం
- కలెక్టర్ హరేంధిర ప్రసాద్ ఎంతో కీలక భూమిక పోషించారని కితాబు






**విశాఖపట్నం (ప్రశ్న న్యూస్)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన యోగాంధ్రపై జగన్ చేసిన విమర్శలను చంద్రబాబు తిప్పికొట్టారు. యోగాంధ్ర కార్యక్రమం ఇంత భారీ త్తున ప్రజల డబ్బు వృథా చేస్తున్నారని జగన్ వ్యాఖ్యానించారు. కొన్ని సందర్భాల్లో కొందరి గురించి మాట్లాడటం కూడా అనవసరమని చంద్రబాబు వ్యాఖ్యానించారు. రుషికొండ ప్యాలెస్ నిర్మాణం కోసం వందల కోట్ల రూపాయలు ఖర్చు చేసిన వ్యక్తులు ఇప్పుడు ఇలాంటి విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రతిష్ఠను దెబ్బతీసేలా, కలుషితం చేసేలా ఎవరు ప్రయత్నించినా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ఇలాంటి భూతాన్ని ఎలా నియంత్రించాలో ప్రజలకు వివరించి వారిని

2లో..

## తెలంగాణలో రప్పా రప్పా రాజకీయాలు

**- బీఆర్ఎస్ రైతు మహాధర్నాలో ప్లకార్డులు వైరల్**







**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఈ మధ్య ఏపీ రాజకీయాల్లో కలకలం రేపిన రప్ప రప్ప కామెంట్స్ తెలంగాణలోనూ సెగలు రేపుతున్నాయి. ఇటీవల జగన్ పర్యటనలో వైసీపీ ఫ్లెక్సీల్లో రప్పా రప్పా నరుకుతాం అని ఉన్న కామెంట్లు అరెస్టుల వరకు వెళ్లాయి. మాజీ సీఎం జగన్ సైతం అదే డైలాగ్ ను చెప్పడంపై ఏపీ సీఎం చంద్రబాబు సైతం స్పందించారు. సీఎంగా చేసిన వ్యక్తి అలాంటి మాటలు మాట్లాడటం కరెక్టేనా అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో

2లో..

### విద్యుత్ ఉద్యోగులకు

## డీఏ విడుదల

**- కీలక వ్యాఖ్యలు చేసిన భట్టి విక్రమార్క**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలోని విద్యుత్ ఉద్యోగులు, పెన్షనర్లకు రేవంత్ సర్కార్ భారీ శు భవార్త చెప్పింది. వారి డీఏ విడుదలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్రంలోని విద్యుత్ ఉద్యోగులు, పెన్షనర్లకు 2 శాతం డీఏ ఇస్తున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. అంతేకాక పెంచిన డీఏ ఈ ఏడాది అనగా 2025, జనవరి నుంచే అమలు చేస్తామని భట్టి విక్రమార్క వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 71,417 మంది విద్యుత్ శాఖ సిబ్బంది, పెన్షనర్లకు ప్రయోజనం కలగనుంది. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యుత్ శాఖలో పని చేస్తున్న

2లో..

## 'యోగాంధ్ర'పై జగన్ విమర్శలు

**- సీఎం చంద్రబాబు స్ట్రాంగ్ కౌంటర్**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా, గిన్నిస్ రికార్డు స్థాయిలో చేపట్టిన 'యోగాంధ్ర' కార్యక్రమంపై వైసీపీ అధినేత జగన్ చేసిన విమర్శలపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. యోగాంధ్ర కార్యక్రమం కోసం ప్రజల డబ్బు వృథా చేస్తున్నారంటూ జగన్ చేసిన ఆరోపణలను చంద్రబాబు తిప్పికొట్టారు. విశాఖలో శనివారం ఆయన ఈ విషయంపై స్పందించారు. "కొన్ని సందర్భాల్లో కొందరి గురించి మాట్లాడటం కూడా అనవసరం. రుషికొండ ప్యాలెస్ నిర్మాణం కోసం వందల కోట్ల రూపాయలు ఖర్చు చేసిన వ్యక్తులు ఇప్పుడు ఇలాంటి విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉంది" అని చంద్రబాబు విమర్శించారు రాష్ట్ర

2లో..

### సీఎంవో అడ్డాగా చేసుకొని

## ఫోన్ ట్యాపింగ్

**- త్వరలోనే సిట్ విచారణకు హాజరవుతా**

- కేసీఆర్, కేటీఆర్ లను కూడా విచారించాలి
- కేసును సీబీఐకి బదిలీ చేయాలని డిమాండ్
- ప్రభాకర్ రావుకు రాచమర్యాదలు చేస్తున్నారని మండిపాటు




**కరీంనగర్ (ప్రశ్న న్యూస్)** గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కాంగ్రెస్, బీజేపీ నేతల ఫోన్లతో పాటు సినీ నటులు, రియల్ ఎస్టేట్, జడ్జిల ఫోన్లు ట్యాప్ అయ్యాయని ఆరోపణలున్నాయి. కేంద్ర మంత్రి బండి సంజయ్ ఫోన్ సైతం ట్యాపింగ్ అయిందని బయటకు వచ్చింది. ఈ క్రమంలో సిట్ ఫోన్ కాల్ పై కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందించారు. తనకు సిట్ నుంచి ఫోన్ కాల్ వచ్చిందని, త్వరలో విచారణకు హాజరవుతానని స్పష్టం చేశారు. ఫోన్ ట్యాపింగ్ పై అందరి కంటే ముందు అరోపణలు చేసింది తానే అన్నారు. హైదరాబాదు, సిరిసిల్ల కేంద్రం గా పోన్ ట్యాపింగ్

2లో..

## గత ప్రభుత్వంలో రెవెన్యూ వ్యవస్థ భ్రష్టుపట్టింది

- రెవెన్యూ వ్యవస్థ ప్రక్షాళనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని వెల్లడి
- మూడు విడతల్లో రాష్ట్రవ్యాప్తంగా 10,725 రెవెన్యూ సదస్సులు
- మొత్తంగా 8.58 లక్షల దరఖాస్తులు స్వీకరణ

2లో..



## అన్ని అత్యవసర సేవలకు 112

- ఇకపై అన్నింటికీ ఒకటే ఎమర్జన్సీ నెంబర్
- తెలంగాణాలో అమల్లోకి వచ్చిన 112 అత్యవసర నంబర్
- 112 డయల్ చేయగానే జీపీఎస్ ట్రాక్ చేసి నేరుగా సేవలు




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో ప్రజల భద్రతను పటిష్ఠం చేయడంలో భాగంగా, అన్ని అత్యవసర సేవల కోసం ఒకే నంబర్‌గా 'డయల్ 112' అందుబాటులోకి వచ్చిందని రాష్ట్ర డీజీపీ జితేందర్ అధికారికంగా ప్రకటించారు. ఇదివరకు పోలీస్ (100), అగ్నిమాపక (101), వైద్య సహాయం (108), మరియు పిల్లల భద్రత (1098) వంటి వేర్వేరు సేవలకు భిన్నమైన సంఖ్యలు ఉండేవి. ఇకపై ఎలాంటి అత్యవసర పరిస్థితి తలెత్తినా ప్రజలు కేవలం 112కు ఫోన్ చేస్తే సరిపోతుంది. ఈ వ్యవస్థ ప్రజలకు సహాయాన్ని చేరువ చేయడమే కాకుండా అత్యవసర సమయాల్లో వేగవంతమైన

2లో..

# ట్రంప్ యుద్ధం ఆపారన్న దాంట్లో నిజం లేదు

**- స్పందించిన మాజీ ఆర్మీ చీఫ్ మాలిక్**

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) భారత్, పాకిస్తాన్ మధ్య తాను యుద్ధాన్ని నివారించానంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేస్తున్న ప్రకటనలను మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ వి.పి. మాలిక్ ఖండించారు. అమెరికా ఒక ప్రపంచ శక్తి అని, ప్రపంచవ్యాప్తంగా తన ప్రయోజనాలను కాపాడుకోవడానికి ప్రతీ సంఘర్షణను నిశితంగా పరిశీలిస్తుందని ఆయన అన్నారు. 1998లో భారత్, పాక్ అణ్వస్త్ర దేశాలుగా మారినప్పటి నుంచి దక్షిణ ఆసియాలోని పరిస్థితులను అమెరికా మరింత నిశితంగా గమనిస్తోందని తెలిపారు. కార్గిల్ యుద్ధ సమయంలో, ఆపరేషన్ పరాక్రమ్, ముంబై 26/11 దాడుల సమయంలో కూడా యుద్ధాన్ని ఆపడానికి లేదా నివారించడానికి అమెరికా ఇరు దేశాలతో దౌత్యపరమైన చర్చలు జరిపిందని జనరల్ మాలిక్ గుర్తుచేశారు. కార్గిల్ యుద్ధం అప్పుడు పాకిస్తాన్ ప్రధాని వాషింగ్టన్ వెళ్లినప్పుడు, అప్పటి అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్ నియంత్రణ రేఖకు ఇవతల ఉన్న పాక్ సైన్యాన్ని ఉపసంహరించుకోవాలని ఒత్తిడి తెచ్చారని, పాకిస్తాన్ దానికి అంగీకరించిందని ఆయన వివరించారు.అయితే, ప్రతీసారి భారత్ తన రాజకీయ లక్ష్యాలను అనుసరించిందని, లక్ష్యం నెరవేరిన తర్వాతే పాకిస్తాన్ ప్రత్యక్ష కాల్పుల విరమణ అభ్యర్థనను అంగీకరించిందని స్పష్టం చేశారు. 1971 నుంచి భారత్ ఎప్పుడూ బయటి మధ్యవర్తిత్వాన్ని అంగీకరించలేదని, ట్రంప్ వ్యాఖ్యలు అవాస్తవమని జనరల్ మాలిక్ తెలిపారు. ఈ విషయాన్ని విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ ఇప్పటికే స్పష్టం చేశారని, ప్రభుత్వ ప్రకటనను తాను నమ్ముతానని అన్నారు. పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్‌తో ట్రంప్ భేటీ కావడంపై స్పందిస్తూ, ఇరాన్-ఇజ్రాయెల్ వివాదంలో అమెరికా ప్రయోజనాలు, ఇరాన్, చైనాలతో వ్యవహరించడంలో పాకిస్తాన్‌ను తమవైపు ఉంచుకోవాలనే ఉద్దేశం, ట్రంప్ వ్యక్తిగత ప్రయోజనాలు దీని వెనుక ఉండవచ్చని జనరల్ మాలిక్ అభిప్రాయపడ్డారు. ఈ భేటీ భారత్-అమెరికా మధ్య భద్రతా సంబంధిత అంశాలపై విశ్వాస లోపాన్ని పెంచిందన్నారు. పాకిస్తాన్ ప్రస్తుత రాజకీయ, సామాజిక, ఆర్థిక పరిస్థితులు, బలూచిస్తాన్, కేపీకే, ఇప్పుడు ఆపరేషన్ సిందూర్‌లో పాక్ ఆర్మీ నాయకత్వం ఎదుర్కొంటున్న సవాళ్ల నేపథ్యంలో అక్కడ సైనిక తిరుగుబాటును తోసిపుచ్చలేమని ఆయన వ్యాఖ్యానించారు.ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలు ప్రమాదకరమని, అమెరికా జోక్యం చేసుకుంటే పరిస్థితి మరింత తీవ్రమవుతుందని జనరల్ మాలిక్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘర్షణ సుదీర్ఘకాలం కొనసాగితే పశ్చిమాసియాలోని ప్రవాస భారతీయులపై, మన ఆర్థిక వ్యవస్థపై, ముఖ్యంగా ఇంధన అవసరాలపై ప్రతికూల ప్రభావం చూపుతుందని హెచ్చరించారు. ఇలాంటి పరిస్థితుల్లో భారత్ జాతీయ ప్రయోజనాలకే ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని, దౌత్యపరంగా ఏదో ఒక పక్షం వహించకుండా పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం చేయాలని సూచించారు. ఏ సంక్షోభంలోనైనా సవాళ్లతో పాటు అవకాశాలు కూడా ఉంటాయని, జాతీయ భద్రత, ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మధ్యవర్తిత్వం వహించడానికి వెనుకాడాల్సిన అవసరం లేదని జనరల్ మాలిక్ పేర్కొన్నారు.

# సీసీటీవీ ఫుటేజ్ బహిర్గతపరచాలని డిమాండ్

**- స్పందించిన ఎన్నికల సంఘం**

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజీని బహిర్గతం చేయాలంటూ ప్రతిపక్షాలు చేస్తున్న డిమాండ్లపై కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) స్పందించింది. అటువంటి చర్య చట్టవిరుద్ధమని, ఓటర్ల గోప్యతకు భంగం కలిగించడమే అవుతుందని స్పష్టం చేసింది. గత ఏడాది మహారాష్ట్రలో జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయం సాధించిన విషయం తెలిసిందే. అయితే, పోలింగ్ సమయంలో అవకతవకలు జరిగాయని కాంగ్రెస్ సహా ఇతర ప్రతిపక్ష పార్టీలు ఆరోపణలు గుప్పించాయి. ఈ క్రమంలోనే, పోలింగ్‌కు సంబంధించిన 45 రోజుల సీసీటీవీ ఫుటేజీని బయటపెట్టాలని డిమాండ్ చేశాయి."2024లో జరిగిన లోక్‌సభ ఎన్నికలతో పాటు, మహారాష్ట్ర సహా అన్ని రాష్ట్రాల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలకు చెందిన ఓటరు జాబితాలను విడుదల చేయాలి. అలాగే, మహారాష్ట్ర ఎన్నికల సీసీటీవీ ఫుటేజీని కూడా ఈసీ బహిర్గతం చేయాలి" అని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇటీవల డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల నేపథ్యంలో ఎన్నికల సంఘం తన వైఖరిని స్పష్టం చేసింది. "సీసీటీవీ ఫుటేజీ ద్వారా ఒక సమూహాన్ని లేదా ఓటర్‌ను తేలికగా గుర్తించే అవకాశం ఉంటుంది. దీనిని బహిర్గతం చేస్తే, ఓటు వేసినవారు, వేయనివారు కూడా సామాజిక వ్యతిరేక శక్తుల నుంచి ఒత్తిడికి గురయ్యే ప్రమాదం ఉంది. ఓటర్లను బెదిరించేందుకూ ఆస్కారం ఉంటుంది. కాబట్టి, ఈ ఫుటేజీని బయటపెట్టడం నిబంధనలకు విరుద్ధం. అలా చేయడం వల్ల చట్టపరమైన సమస్యలు కూడా తలెత్తవచ్చు. ఈ వీడియోలు కేవలం అంతర్గత పర్యవేక్షణ కోసం మాత్రమే ఉద్దేశించినవి. ఎన్నికల వివాదాలకు సంబంధించి ఏదైనా న్యాయస్థానం కోరితే, అప్పుడు మాత్రమే ఆ వివరాలను కోర్టుకు అందజేస్తాం" అని ఎన్నికల సంఘం వివరించింది.ఇదిలా ఉండగా, ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన సీసీటీవీ, వెబ్‌కాస్టింగ్, వీడియోగ్రఫీ, ఫోటోగ్రఫీ డేటాను 45 రోజుల తర్వాత తొలగించవచ్చని ఈసీ ఇటీవల తెలిపింది. ఎన్నికలపై 45 రోజుల్లోగా ఎలాంటి ఫిర్యాదులు గానీ, కోర్టు కేసులు గానీ నమోదు కాకపోతే, ఆ ఫుటేజీలను తొలగించాలని ఆదేశించింది. ఎన్నికల సరళి వీడియోలు దుర్వినియోగం అయ్యే ప్రమాదం ఉన్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. ఈ మేరకు ఆయా రాష్ట్రాల ఎన్నికల అధికారులకు సూచనలు జారీ చేసింది.

# నా దృష్టిలో ఉక్రెయిన్ మొత్తం మాదే

**- సుమీ ప్రాంతంలోకి 10 కిలోమీటర్ల మేర చొచ్చుకెళ్లిన రష్యా సైన్యం**

మాస్కో (ప్రశ్న న్యూస్) రష్యా-ఉక్రెయిన్ మధ్య ఉద్రిక్తతలు చల్లారడం లేదు. తాజాగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఉక్రెయిన్ భవిష్యత్తుపై కీలకమైన వ్యాఖ్యలు చేశారు. తన దృష్టిలో ఉక్రెయిన్ మొత్తం రష్యాకు చెందినదేనని ఆయన స్పష్టం చేశారు. ఇదే సమయంలో కీవ్‌కు తీవ్ర హెచ్చరికలు జారీ చేస్తూ, పరిస్థితి మరింత దిగజారకముందే చర్చలకు రావాలని పిలుపునిచ్చారు. మాస్కోలో జరిగిన ఓ కార్యక్రమంలో పుతిన్ మాట్లాడుతూ, "రష్యన్లు, ఉక్రెయిన్లు చారిత్రకంగా ఒక్కటే. ఈ లెక్కన చూస్తే ఉక్రెయిన్ మొత్తం మాదే అవుతుంది. అయినప్పటికీ, కీవ్ సార్వభౌమత్వాన్ని గుర్తించడానికి మేం సిద్ధంగా ఉన్నాం" అని తెలిపారు. అయితే, క్షేత్రస్థాయి వాస్తవాలను ఉక్రెయిన్ అంగీకరించాలని, మాస్కో భౌగోళిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకోవాలని ఆయన నొక్కిచెప్పారు.ప్రస్తుత సైనిక పరిణామాలపై పుతిన్ స్పందిస్తూ, "సరిహద్దు వెంబడి నిరంతర షెల్లింగ్‌తో ఉక్రెయిన్ మాకు ముప్పు కలిగిస్తోంది. అందుకే, ఒక భద్రతా వలయాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. మా బలగాలు సుమీ ప్రాంతంలోకి సుమారు 10 కిలోమీటర్ల వరకు వెళ్లాయి. ప్రస్తుతం ఆ ప్రాంతాన్ని పూర్తిగా స్వాధీనం చేసుకోవడం మా లక్ష్యం కాదు. కానీ, పరిస్థితి తీవ్రంగా మారితే, దానిని మా అధీనంలోకి తీసుకునే అవకాశాన్ని కొట్టిపారేయలేం" అని హెచ్చరించారు. ఉక్రెయిన్ నాటోలో చేరాలనే ఆశను వదులుకోవాలని పుతిన్ గట్టిగా సూచించారు. "ఈ సైనిక చర్య మీ పరిస్థితిని మరింత క్లిష్టతరం చేస్తుంది. అది మరింత తీవ్రరూపం దాల్చకముందే మాతో చర్చలకు వచ్చి, ఒక ఒప్పందం చేసుకోవాలి. రష్యా సైనికుడు ఎక్కడ అడుగుపెడితే, ఆ ప్రాంతం మాదే అవుతుందన్న నిజాన్ని గుర్తుంచుకోవాలి" అంటూ పుతిన్ ఉక్రెయిన్‌ను హెచ్చరించారు. ఉక్రెయిన్ లొంగిపోవాలని తాము కోరుకోవడం లేదని, కానీ వాస్తవాలను అంగీకరించి ముందుకు సాగాలని ఆయన వ్యాఖ్యానించారు.

# పాకిస్థాన్ గొంతు ఎండాల్సిందే

**- సింధూ జలాల ఒప్పందంపై అమిత్ షా కీలక వ్యాఖ్యలు**

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) సింధూ నదీ జలాల ఒప్పందాన్ని పునఃప్రారంభించే ప్రసక్తే లేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. ఈ ఒప్పందంలోని నిబంధనలను పాకిస్థాన్ ఉల్లంఘించిందని, ఇన్నాళ్లూ అన్యాయంగా నీటిని పొందిందని, ఇకపై ఆ దేశం నీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోక తప్పదని ఆయన హెచ్చరించారు. ఓ జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అమిత్ షా మాట్లాడుతూ, "అంతర్జాతీయ ఒప్పందాలను ఏకపక్షంగా రద్దు చేయలేము, కానీ సింధూ నదీ జలాల ఒప్పందాన్ని నిలిపివేసే హక్కు భారతదేశానికి ఉంది. మేం అదే చేశాం" అని అన్నారు. ఈ ఒప్పందం పీఠికలో రెండు దేశాలు శాంతి, పురోగతి సాధించాలనే అంశం ఉందని, అయితే ఒకసారి దాన్ని ఉల్లంఘించిన తర్వాత రక్షించడానికి ఏమీ మిగలదని ఆయన స్పష్టం చేశారు. భారతదేశానికి హక్కుగా దక్కిన నీటిని సంపూర్ణంగా వినియోగించుకుంటామని, ఇందుకోసం ప్రత్యేకంగా ఒక కెనాల్ నిర్మించి పాకిస్థాన్‌కు వెళ్లే జలాలను రాజస్థాన్‌కు మళ్లిస్తామని ఆయన వివరించారు. "ఇంతకాలం పాకిస్థాన్ అన్యాయంగా నీటిని పొందింది. ఇకపై ఆ దేశం గొంతు ఎండిపోవాల్సిందే" అంటూ అమిత్ షా వ్యాఖ్యానించారు.

# 'యోగాంధ్ర'పై జగన్ విమర్శలు

ప్రతిష్ఠను దెబ్బతీసేలా, కలుషితం చేసేలా ఎవరు ప్రయత్నించినా ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. "ఇలాంటి భూతాన్ని (ప్రజలను తప్పుదోవ పట్టించే వారిని ఉద్దేశించి) ఎలా నియంత్రించాలో ప్రజలకు వివరించి వారిని చైతన్యపరుస్తాం" అని చంద్రబాబు తెలిపారు. యోగాంధ్ర కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వం కూడా తన వంతు సహకారం అందించిందని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. "యోగాంధ్ర కార్యక్రమం కోసం కేంద్ర ప్రభుత్వం రూ.75 కోట్లు కేటాయించింది. ప్రజల శ్రేయస్సు కోసమే ఈ కార్యక్రమం చేపట్టాం" అని చంద్రబాబు వివరించారు. ప్రజల ఆరోగ్యం, మానసిక ప్రశాంతతకు యోగా ఎంతో మేలు చేస్తుందని, అలాంటి కార్యక్రమాలపై అనవసర విమర్శలు చేయడం మానుకోవాలని ఆయన హితవు పలికారు.

# ఒక్క సీటుకు ఆరుగురు పోటీ

ఆమెకు ఇప్పుడున్న ఏకైక ఆప్షన్ జూబ్లీహిల్స్. అందుకే గట్టి లాబింగ్ మొదలుపెట్టేశ్శారు. తన తండ్రి చరిష్మాతో జూబ్లీహిల్స్ ఇలాకాలో కాంగ్రెస్ జెండా ఎగరేస్తానని ధీమా వ్యక్తం చేస్తున్నారు. సామాజికవర్గం ప్రభావం ఎక్కువగా ఉండే గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే సీటు తనకు కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ నేత నవీన్ యాదవ్ డిమాండ్ చేస్తున్నారు. ఇటు కాంగ్రెస్ అటు ఎంఐఎంతో సత్సంబంధాలు ఉండటంతో సీటిస్తే గెలుపు పక్కా అంటూ అధిష్టానికి హామీ ఇస్తున్నారు. ఇదిలా ఉంటే తాజాగా మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ పేరు తెరపైకి వచ్చింది. తాను మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కావడం, తన భార్య శ్రీదేవి యాదవ సామాజిక వర్గం కావడంతోపాటు గతంలో మేయర్‌గా చేసిన అనుభవం, గ్రేటర్ పరిధిలోని పరిచయాలతో తన గెలుపు నల్లేరుమీద నడకేనని, సీటు ఇచ్చి చూడండి అంటూ కాంగ్రెస్ అధిష్టానంపై ఒత్తిడి తెస్తున్నారు. వీరికి తోడు సీఎం రేవంత్ రెడ్డి అత్యంత సన్నిహితుడైన కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నేత వహీం కురేషీ కూడా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే టిక్కెట్ రేసులో ఉన్నట్లు సమాచారం. ఇలా ఏకంగా అరడజను మంది కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఆ టిక్కెట్ మాదంటే మాదంటూ బహిరంగ వార్ కు దిగుతున్నారు. టిక్కెట్ పోటీ ఇలా ఉంటే, ఎమ్ ఐఎమ్ ఇచ్చిన ట్విస్ట్‌తో మైనార్టీ అభ్యర్థుల ఆశలు అడియాసలైయ్యేలా ఉన్నాయి. జూబ్లీహిల్స్ బైపోల్ లో కాంగ్రెస్ పార్టీ నుంచి మైనార్టీ అభ్యర్థికి టిక్కెట్ ఇస్తే , తామూ పోటీలోకి దిగుతామంటూ ఎమ్ ఐఎం అంటోంది. ఎంఐఎం తప్ప మరో పార్టీలో మైనార్టీ నేత తెరపైకి రావొద్దనే ఆలోచనతోన్తే కాంగ్రెస్ లో మైనార్టీ అభర్థులకు చెక్ పెడుతోందనే వాదనలు వినిపిస్తున్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మొత్తం 375000 ఓట్లున్నాయి. ఇందులో మైనార్టీ ఓటర్లు 125000పైగా ఉన్నారు. ఈ నేపథ్యంలో ఎంఐఎంకు ఎదురెళ్లి ఇబ్బందుకు పడటం కంటే మైనార్టీయేతర అభ్యర్థికే సీటు కేటాయించాలనే ఆలోచనలో కాంగ్రెస్ అధిష్టానం ఉన్నట్లు సమాచారం.

# మేక్ ఇన్ ఇండియాతో చైనాకే లాభం

మేక్ ఇన్ ఇండియా నినాదం భారత్‌లో తయారీ రంగానికి ఊతం ఇస్తుందని కేంద్ర ప్రభుత్వం చెబుతున్నప్పటికీ అది జరగడం లేదని, నిరుద్యోగం కూడా భారీగా పెరిగిపోయిందని రాహుల్ గాంధీ తెలిపారు. అంతేకాకుండా మేక్ ఇన్ ఇండియాలో భాగంగా ఇక్కడ వస్తువులు తయారు చేయకుండా విడి భాగాలను విదేశాల నుంచి తెచ్చి వాటన్నింటినీ కలిపి వస్తువులు మాత్రమే తయారు చేస్తున్నారని కాంగ్రెస్ అగ్రనేత విమర్శించారు.దేశ రాజధాని ఢిల్లీలోని ప్రముఖ ఎలక్ట్రానిక్స్ మార్కెట్ అయిన నెహ్రూ ప్లేస్‌లో తాజాగా రాహుల్ గాంధీ పర్యటించి అక్కడ పనిచేస్తున్న ఇద్దరు టెక్నీషియన్లతో మాట్లాడారు. దీనికి సంబంధించిన వీడియోను ఆయన తన ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. ఈ క్రమంలోనే మేక్ ఇన్ ఇండియాతో ఫ్యాక్టరీ రంగం అమాంతం పెరుగుతుందని నరేంద్ర మోదీ సర్కార్ చెప్పిందని కానీ ఎందుకు తయారీ రంగం రికార్డు స్థాయి కనిష్ఠానికి పడిపోయిందని ప్రశ్నించారు. అంతేకాకుండా యువతలో నిరుద్యోగిత రేటు భారీగా ఎందుకు పెరిగిందని నిలదీశారు. అదే సమయంలో చైనా నుంచి ఎందుకు రెండు రెట్ల దిగుమతులు పెరిగాయని రాహుల్ గాంధీ ప్రశ్నించారు.ప్రధాని మోదీ నినాదాలు చెప్పడంలో గురువు కానీ పరిష్కారాలు చూపించడంలో మాత్రం కాదని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. 2014 నుంచి భారతదేశ తయారీ రంగం దేశ ఆర్థిక వ్యవస్థలో 14 శాతానికి పడిపోయిందని తెలిపారు. మేక్ ఇన్ ఇండియాలో మనం వస్తువులను తయారు చేయట్లేదని.. దిగుమతి చేసుకుని అసెంబ్లింగ్ మాత్రమే చేస్తున్నామని వివరించారు. అందుకే ఆ విడి భాగాలను తయారుచేస్తున్న చైనా భారీగా లాభపడుతోందని, ఇదే నిజమని నిజం నిక్కచ్చిగా ఉంటుందని రాహుల్ విమర్శించారు.ఇలా చేయడం వల్ల భారత్‌కు కేవలం అతుకులు మాత్రమే మిగులుతున్నాయని లాభాలు మాత్రం చైనాకు వెళ్తున్నాయని రాహుల్ గాంధీ ఆరోపించారు. మేక్ ఇన్ ఇండియా పేరుతో చేస్తున్న పనుల కారణంగా దేశంలో తయారీ రంగం తగ్గి నిరుద్యోగం పెరుగుతోందని మండిపడ్డారు. అంతేకాకుండా వస్తువులను ఉత్పత్తి చేసేవారికి ఇచ్చే ప్రోత్సాహకాలను కూడా కేంద్రం మెల్లగా ఆపేస్తోందని రాహుల్ గాంధీ ఆరోపించారు. ప్రస్తుత పరిస్థితుల్లో తయారీ రంగంలో మార్పులు తీసుకురావడం అత్యవసరమని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. వేరే దేశాలు వస్తువులు అమ్ముకునేందుకు మనం ఒక మార్కెట్‌గా ఉండకూడదని ఇక్కడే వస్తువుల ఉత్పత్తి చేస్తే ఇక్కడే కొనుగోళ్లు జరుగుతాయని పేర్కొన్నారు. దీనికి సమయం లేదని వెంటనే నిర్ణయం తీసుకోవాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు.

# ప్రపంచ శాంతికి యోగా దిక్సూచి

ప్రసంగించారు. ఈ యోగా దినోత్సవం 'మానవాళి కోసం యోగా 2.0' కు నాంది పలకాలని, దీని ద్వారా అంతర్గత శాంతి ప్రపంచ విధానంగా మారాలని అంతర్జాతీయ సమాజానికి ఆయన పిలుపునిచ్చారు. విశాఖలోని ఆర్కే బీచ్‌లో మూడు లక్షల మందికిపైగా ప్రజలతో కలిసి ప్రధాని మోదీ కామన్ యోగా ప్రొటోకాల్ (సీవైపీ)లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆనందం, శాంతిని పెంపొందించడంలో యోగా ప్రాముఖ్యతను ఆయన నొక్కిచెప్పారు. ఘర్షణల నుంచి సహకారానికి, ఉద్రిక్తతల నుంచి పరిష్కారానికి ప్రపంచాన్ని నడిపించడం ద్వారా యోగా శాంతిని చేకూర్చగలదని తాను విశ్వసిస్తున్నట్లు తెలిపారు. "దురదృష్టవశాత్తు, నేడు ప్రపంచం మొత్తం ఉద్రిక్తత, అశాంతితో సతమతమవుతోంది. అనేక ప్రాంతాల్లో అస్థిరత పెరుగుతోంది. ఇలాంటి సమయంలో యోగా మనకు శాంతి మార్గాన్ని చూపుతుంది. మానవాళి శ్వాస తీసుకోవడానికి, సమతుల్యం చేసుకోవడానికి, తిరిగి సంపూర్ణంగా మారడానికి అవసరమైన విరామ బటన్ యోగా" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. యోగా కేవలం వ్యక్తిగత సాధన మాత్రమే కాకుండా, ప్రపంచ భాగస్వామ్యానికి మాధ్యమంగా మారాలని, ప్రతి దేశం, సమాజం యోగాను తమ జీవన విధానంలో, ప్రభుత్వ విధానంలో భాగంగా చేసుకోవాలని ప్రధాని మోదీ ఆకాంక్షించారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ఆయన, యోగా కేవలం వ్యాయామం కాదని, అదొక జీవన విధానమని అన్నారు. "యోగా అంటే సరళంగా చెప్పాలంటే కలపడం. ఇది ప్రపంచాన్ని కలిపింది" అని ఆయన తెలిపారు.

### మంత్రి లోకేష్‌కు అభినందనలు

విశాఖపట్నంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాలు విజయవంతంగా ముగియడం పట్ల ప్రధాని నరేంద్ర మోదీ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాల నిర్వహణలో రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ చూపిన చొరవ, కృషిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. యోగా దినోత్సవానికి సంబంధించిన ఏర్పాట్లను గత నెల రోజులుగా మంత్రి లోకేశ్ వ్యక్తిగతంగా పర్యవేక్షించారని ప్రధాని మోదీ గుర్తుచేశారు. ఆయన నిరంతర పర్యవేక్షణ వల్లే కార్యక్రమాలు ఇంతటి ఘన విజయం సాధించాయని ప్రశంసించారు. యోగాను కేవలం వ్యాయామంగా మాత్రమే కాకుండా, ఒక సామాజిక వేడుకగా ఎలా నిర్వహించవచ్చో లోకేశ్ చేసి చూపించారని కొనియాడారు. అంతేకాకుండా, 'యోగాంధ్ర' పేరిట చేపట్టిన కార్యక్రమాల ద్వారా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలను ఏకతాటిపైకి తీసుకురావడంలో లోకేశ్ సఫలీకృతులయ్యారని ప్రధాని మోదీ ప్రశంసించారు. యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యంతో పాటు సామాజిక ఐక్యతను కూడా సాధించవచ్చని ఈ కార్యక్రమాల ద్వారా నిరూపితమైందని ఆయన అభిప్రాయపడ్డారు. విశాఖలో జరిగిన యోగా దినోత్సవ కార్యక్రమాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

# అందరి సహకారంతో రెండు గిన్నిస్ రికార్డు

చైతన్యపరుస్తామని తెలిపారు.యోగాంధ్ర కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వం కూడా తన వంతు సహకారం అందించిందని కేంద్ర ప్రభుత్వం రూ.75 కోట్లు కేటాయించిందని చంద్రబాబు తెలిపారు. ప్రజల శ్రేయస్సు కోసమే ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ప్రజల ఆరోగ్యం, మానసిక ప్రశాంతతకు యోగా ఎంతో మేలు చేస్తుందని, అలాంటి కార్యక్రమాలపై అనవసర విమర్శలు చేయడం మానుకోవాలని సలహా ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాలు విజయవంతంగా చేయడంపై సీఎం చంద్రబాబు అధికారుల్ని అభినందించారు. విశాఖలో అధికారులతో సమావేశమై కార్యక్రమం జరిగిన తీరుపై సమక్షించారు. ప్రజల సహకారం, వారి క్రియాశీల భాగస్వామ్యం, అన్ని ప్రభుత్వ విభాగాల సమన్వయంతోనే ఇది సాధ్యమైందని చంద్రబాబు సంతృప్తి వ్యక్ంత చేశారు. ఇలాంటి ఒక మంచి కార్యక్రమంలో ఇది గొప్ప ముందడుగు అన్నారు.

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయడంలోనూ, పలు ప్రపంచ రికార్డులు సాధించడంలోనూ కీలక పాత్ర పోషించిన మంత్రులు, శాసనసభ్యులు, ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులకు సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు.మంత్రులు, ఎమ్మెల్యేలు ఎంతో బాధ్యతాయుతంగా వ్యవహరించి కార్యక్రమాలను విజయవంతం చేశారన్నారు. యోగా దినోత్సవం రోజున అర్ధరాత్రి 2 గంటల నుంచే ప్రజలు కార్యక్రమ స్థలాలకు తరలిరావడం తమను ఆశ్చర్యానికి గురిచేసిందని విశాఖపట్నంలో నిర్వహించిన ప్రధాన కార్యక్రమంలో 3 లక్షల మందికి పైగా ప్రజలు ఉత్సాహంగా యోగా సాధనలో పాల్గొనడంపై ప్రజల్లో వచ్చిన ఆరోగ్య స్పృహకు నిదర్శనంగా భావిస్తున్నారు.

యోగాంధ్రలో కార్యక్రమంలో పాల్గొన్న వారి సంఖ్యను కచ్చితంగా లెక్కించేందుకు ప్రవేశపెట్టిన క్యూఆర్ కోడ్ స్కానింగ్ విధానం అద్భుతమైన ఫలితాలను ఇచ్చిందని సాంకేతిక పరిజ్ఞానంతో హాజరు లెక్కింపు పక్కాగా జరిగిందని దాని వల్లే గిన్నిస్ రికార్డు సులువు అయిందని అధికారులు ముఖ్యమంత్రికి చెప్పారు. 11వ అంతర్జాతీయ యోగా డే నిర్వహణపై ప్రత్యేక డిక్లరేషన్ ప్రకటిస్తామని చంద్రబాబు తెలిపారు. గేమ్ ఛేంజర్‌గా నిలిచిన ఈ వేడుకకు ఓ లాజికల్ ముగింపు ఇస్తామని చెప్పారు. యోగా కుటుంబానికి భారం కాదని రాష్ట్రానికి భారం కాదని పెద్ద ఎత్తున యోగాంధ్రను ప్రోత్సహిస్తామని చెప్పారు. డిజిటల్ హెల్త్ కార్డులకు సంబంధించి బిల్ గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి నూతన ఒరవడిలు సృష్టిస్తున్నామన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుతూ వైద్య ఖర్చులు బాగా తగ్గేలా ఈ ప్రాజెక్టు రూపొందుతోందన్నారు.

# తెలంగాణలో రప్పా రప్పా రాజకీయాలు

ఇలాంటి పరిస్థితిని ఎప్పుడూ చూడలేదన్నారు. తాజాగా బీఆర్ఎస్ రైతు మహాధర్నాలో ప్లకార్డుల్లోనూ రప్ప రప్ప 3.0 అని రాసి ఉండటం కలకలం రేపుతోంది. సంగారెడ్డి జిల్లాలోని జిన్నారంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతు మహా ధర్నా శనివారం జరిగింది. 2028 లో రప్పా రప్పా 3.0 లోడింగ్ అంటూ ధర్నాలో ప్లకార్డులు ప్రదర్శించారు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు. పటాన్ చెరు నియోజకవర్గ రైతులకు రైతు భరోసా ఇవ్వాలని జిన్నారంలో నిర్వహిస్తున్న రైతు ధర్నాలో రప్పా రప్పా ప్లకార్డులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. బాలగౌని సాయిచరణ్ గౌడ్ పటాన్‌చెరు నియోజకవర్గం పేరుతో ప్లకార్డులు ఉన్నాయి. జిన్నారంలో మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు రైతు ధర్నాలో పాల్గొని రైతు భరోసా నిధులు విడుదల చేసి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి కాదు, కోతల రేవంత్ రెడ్డి. కేసీఆర్ అందరికీ రైతు బంధు ఇచ్చారు. నేడు 22 వేల మందికి రైతు భరోసా ఇవ్వడం లేదు. దేశంలో 24 గంటల కరెంటు ఇచ్చిన రాష్ట్రం తెలంగాణ. కేసీఆర్ ప్రభుత్వంలో నాట్ల నాట్ల కు రైతుబంధు రేవంత్ ప్రభుత్వంలో ఓట్ల ఓట్లకు రైతు బంధు. మధ్యలో రెండుసార్లు రైతు బంధు ఎండబెట్టిండు రేవంత్ రెడ్డి. రైతులకు రుణమాఫీ కాలేదు, రైతు భీమా కూడా లేదు. ఉన్న పథకాలు కోతలే తప్పా, కొత్త పథకాలు లేవు. కేసీఆర్ ప్రభుత్వంలో రైతులకు భరోసా ఉండేది. ఔటర్ రింగ్ రోడ్డు పై రైతు బంధు రాని రైతులతో ధర్నా చెసి ఓఆర్ఆర్ బ్లాక్ చేస్తాం. పార్టీ మారిన ఎమ్మెల్యలపై ప్రశ్నిస్తున్నందున బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని అరెస్ట్ చేశారు. మిల్లెట్స్, పప్పు ధాన్యాలకు తేడా తెలియని సీఎం. దేవాదుల ఏ బేసిన్ లో ఉందో తెలియదు. గ్రామాల్లో పాలన అస్తవ్యస్తంగా తయారైంది. రైతుల కోసం టీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది. పటాన్ చెరు నియోజకవర్గ రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని' హరీష్ రావు స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ కాదు, బిస్కెట్ల పార్టీ అయ్యిందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. జిన్నారం రైతు ధర్నాలో మాట్లాడుతూ పొద్దున్న లేవగానే అబద్ధాలు మాట్లాడడం కాంగ్రెస్ వాళ్లకు అలవాటు అయ్యిందంటూ మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి 420 హామీలు ఇచ్చి ఫెయిల్ అయ్యాడు, ఆ పార్టీ మళ్ళీ గెలవదు. జిన్నారం అంటే ఉద్యమాల గడ్డ ఖచ్చితంగా ఇక్కడ రైతు భరోసా వచ్చి తీరాలి. అప్పటిదాకా పోరాటాలు చేద్దామని బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. చేతులు ముడుచుకొని కూర్చొంటే ఎవరు ఇవ్వరు పోరాటాలు చేయాలని ప్రభాకర్ రెడ్డి అన్నారు.

# విద్యుత్ ఉద్యోగులకు డీఏ విడుదల

సిబ్బంది సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. శుక్రవారం నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న భట్టి విక్రమార్క 18 మందికి కారుణ్య నియామక పత్రాలు అందజేశారు. ఇందులో ఏడుగురు రెగ్యులర్ ఉద్యోగులు కాగా మరో 11మంది ఆర్టిజన్లుగా నియామకాలు పొందారు. రెండు రోజుల క్రితం ఖమ్మంలోని ఎలక్ట్రిక్ అంబులెన్స్ ప్రారంభోత్సవంలో భట్టి విక్రమార్క పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ శాఖ సిబ్బంది సమస్యలను త్వరగా పరిష్కారిచేందుకు కృషి చేస్తామని తెలిపారు. అంతేకాక భవిష్యత్తులో రాబోయే సవాళ్లను ఎదుర్కొనడానికి విద్యుత్ శాఖ సిబ్బంది సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వం, విద్యుత్ శాఖ సిబ్బంది కలిసి మెలిసి ఒకే కుటుంబంగా పనిచేస్తూ తెలంగాణ విద్యుత్ రంగాన్ని దేశానికే ఆదర్శంగా నిలపాలని సూచించారు. ఇదిలా ఉంటే రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ శాఖ సిబ్బందికి రూ.కోటి ప్రమాద బీమా పరిహారం కల్పించేందుకు ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే. కొన్ని రోజుల క్రితమే తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగుల డీఏపై ప్రకటన చేసింది. వారికి రెండు డీఏలు చెల్లిస్తామని.. ఒకదాన్ని తక్షణమే విడుదల చేస్తామని మరోదాన్ని 6 నెలల తర్వాత విడుదల చేస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. అలానే తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగుల డీఏను 3.64 శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకుంది. పెంచిన డీఏ రెండేళ్ల క్రితం నుంచి అనగా 2023 జనవరి 1వ తేదీ నుంచి వర్తిస్తుందని ఈ సందర్భంగా జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది. ఇకపోతే తెలంగాణ కేబినెట్ ఇటీవలే రెండు డీఏలు ప్రకటించి ఒకదాన్ని అమలు చేసేందుకు ఆదేశాలు జారీ చేసింది. ఉద్యోగులకు ప్రకటించిన ఒక డీఏ చెల్లించేందుకు ప్రతి నెలా సగటున సుమారు రూ.200 కోట్లు ఏడాదికి దాదాపు రూ.2,400 కోట్ల అదనపు భారం ప్రభుత్వ ఖజానాపై పడనుంది అని ఆర్థికశాఖ వర్గాలు అంచనా వేశాయి.

# అన్ని అత్యవసర సేవలకు 112

రెస్పాన్స్‌ను అందిస్తుంది. ఇది రాష్ట్ర భద్రతా వ్యవస్థలో ఒక కీలకమైన మైలురాయిగా నిలుస్తుంది.'డయల్ 112' వ్యవస్థ, అమెరికాలో 911, యూరప్ దేశాల్లోని అత్యవసర సంఖ్యల స్ఫూర్తితో రూపొందించబడింది. ఇది కేవలం ఒక ఫోన్ నంబర్ మాత్రమే కాదు, అత్యవసర కాల్స్‌ను ఒకే కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి సమన్వయం చేసే సమగ్ర సాంకేతిక వేదిక. ఈ వ్యవస్థలో జీపీఎస్ (గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్) ట్రాకింగ్ సామర్థ్యం కీలక పాత్ర పోషిస్తుంది. ఎవరైనా 112కు ఫోన్ చేసిన వెంటనే, వారి ఖచ్చితమైన స్థానాన్ని గుర్తించి సమీపంలో అందుబాటులో ఉన్న ఎమర్జెన్సీ రెస్పాన్స్ బృందాలను తక్షణమే సంఘటన స్థలానికి పంపేలా ఈ వ్యవస్థను రూపొందించారు. ఇదివరకు ఉన్న డయల్ 100 ద్వారా పట్టణ ప్రాంతాల్లో సగటున 10 నిమిషాల్లో చేరుకుంటుండగా 112తో ఈ సమయాన్ని 8 నిమిషాలకు తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.ఈ మార్పు ప్రజలకు గణనీయమైన ప్రయోజనాలను అందిస్తుంది. అత్యవసర సమయంలో వివిధ నంబర్‌లను గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఉండదు. ఏ రకమైన ఆపద వచ్చినా.. ఒకే నంబర్‌కు కాల్ చేయడం ద్వారా పోలీసులు, అగ్నిమాపక దళం, వైద్య సిబ్బంది, ఇతర సంబంధిత అత్యవసర సేవలు అందుబాటులోకి వస్తాయి. ఇది ప్రాణాలను, ఆస్తులను కాపాడటంలో కీలకమైన సమయాన్ని ఆదా చేస్తుంది. తెలంగాణ పోలీస్ శాఖ ఈ నూతన వ్యవస్థపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించేందుకు విస్తృత ప్రచార కార్యక్రమాలను చేపడుతోంది. సోషల్ మీడియా మాధ్యమాలు, ఇతర ప్రసార సాధనాల ద్వారా ' డయల్ 112 ' ప్రాముఖ్యతను, వినియోగాన్ని వివరిస్తారు. ట్రాఫిక్ కూడళ్ల వద్ద, మరియు ప్రజా సమూహాలు ఉండే ప్రదేశాల్లో పోస్టర్లను, బ్యానర్లను ఏర్పాటు చేస్తారు. అంతేకాకుండా పోలీసు అధికారులు, కంట్రోల్ రూమ్ సిబ్బందికి ఈ వ్యవస్థపై ప్రత్యేక శిక్షణను అందిస్తున్నారు. తద్వారా వారు నూతన సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించుకోగలరు. ప్రస్తు తానికి పాత నంబర్లకు (ఉదాహరణకు 100) కాల్స్ చేసిన '112'కు అనుసంధానం చేయబడతాయి. ఇది ప్రజలు కొత్త వ్యవస్థకు అలవాటు పడటానికి తగిన సమయాన్ని అందిస్తుంది. విపత్తు నిర్వహణ, నేర నియంత్రణలో ఇది ఒక బలమైన సాధనంగా నిలుస్తుంది. భవిష్యత్తులో ఈ వ్యవస్థను మరింత ఆధునీకరించి, అత్యాధునిక సాంకేతికతలను అనుసంధానించడం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన సేవలను అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

# సీఎంవో అడ్డాగా చేసుకొని ఫోన్ ట్యాపింగ్

జరిగిందని ఆరోపించారు. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు చాలా మంది సంసారాలు నాశనం చేశారు. బీఆర్ఎస్ హయాంలో ప్రభాకర్ రావు, రాధాకిషన్ రావు పలువురి ఉసురు పోసుకున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసు సిబిఐకి అప్పజెప్పాలి. జడ్జీల ఫోన్లు సైతం ట్యాపింగ్ అయ్యాయి. పెద్దాయన చెబితే ఫోన్ ట్యాపింగ్ చేశామని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్‌కు కారణమైన కేసీఆర్, కేటీఆర్‌లకు ఇంకా ఎందుకు నోటీసులు ఇవ్వలేదు. ప్రభాకర్ రావు సీఎంవో ఆఫీసుని అడ్డగా చేసుకుని ఫోన్ ట్యాపింగ్ చేసారు. సిరిసిల్ల కేంద్రంగా ఫోన్ ట్యాపింగ్ చేశారు. ప్రభాకర్ రావుకు రాచమర్యాదలు చేయడం బంద్ చేయండి.అందరి జీవితాలు నాశనం చేసిందే అతడు. ప్రభాకర్ రావు అదేశాల మేరకే నన్ను పేపర్ లీక్ అయ్యిందని గతంలో నన్ను అరెస్టు చేశారు. అనుమానం పుట్టాకే కేసీఆర్ పుట్టారు. కేసీఆర్ హయాంలో మామూలు ఫోన్ మాట్లాడాలంటేనే భయం. ఫేస్ టైం, సిగ్నల్ యాప్ లలోనే ఫోన్ మాట్లాడుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభాకర్ రావు అండ్ కో ని కాపాడే ప్రయత్నాలు చేస్తోంది. తెలంగాణని సర్వనాశనం చేసిందే కేసీఆర్ ఫ్యామిలీ అని, ప్రభాకర్ రావు ఇండియాకి వచ్చే ముందు కేటీఆర్ అమెరికా ఎందుకు వెళ్లారు. కేటీఆర్ అమెరికాకి పోయి ప్రభాకర్ రావుతో మాట్లాడిన తరయవాతనే ఆయన ఇండియాకి తిరిగొచ్చాడు'

# గత ప్రభుత్వంలో రెవెన్యూ వ్యవస్థ భ్రష్టుపట్టింది

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రెవెన్యూ వ్యవస్థ పూర్తిగా భ్రష్టుపట్టిందని, దానిని ప్రక్షాళన చేసి పారదర్శకమైన పాలన అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సులు ముగిసిన నేపథ్యంలో శనివారం ఆయన హైదరాబాద్‌లో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రెవెన్యూ పరమైన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ఏడాది ఏప్రిల్ 14న 'భూ భారతి' చట్టాన్ని ఆవిష్కరించారని, ఈ చట్టాన్ని దశలవారీగా అమల్లోకి తీసుకొస్తున్నామని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా మూడు విడతల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించినట్లు వివరించారు. మొదటి విడత ఏప్రిల్ 17 నుంచి 30వ తేదీ వరకు నాలుగు మండలాల్లో ప్రయోగాత్మకంగా చేపట్టగా, రెండో విడతలో మే 5 నుంచి 28 వరకు 28 మండలాల్లో, మూడో విడతలో జూన్ 3 నుంచి 20 వరకు మిగిలిన ప్రాంతాల్లో సదస్సులు విజయవంతంగా పూర్తి చేశామన్నారు.ఈ మూడు విడతల్లో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 593 మండలాల్లో 10,725 రెవెన్యూ సదస్సులను నిర్వహించామని, వీటి ద్వారా ప్రజల నుంచి 8.58 లక్షల దరఖాస్తులు అందాయని మంత్రి వెల్లడించారు. అత్యధికంగా ఖమ్మం జిల్లాలో 67 వేల దరఖాస్తులు రాగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 61 వేలు, వరంగల్‌లో 54 వేలు, జయశంకర్ భూపాలపల్లిలో 48 వేలు, నల్గొండ జిల్లాలో 42 వేల దరఖాస్తులు స్వీకరించినట్లు పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సులకు ఒకరోజు ముందే ఆయా గ్రామాల్లో రైతులకు, ప్రజలకు ఉచితంగా దరఖాస్తు ఫారాలను పంపిణీ చేశామని మంత్రి తెలిపారు. ఎమ్మార్వోల ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, రెవెన్యూ అధికారులే ప్రజల వద్దకు వెళ్లి ఎలాంటి రుసుము తీసుకోకుండా దరఖాస్తులు స్వీకరించారని వివరించారు. స్వీకరించిన ప్రతి దరఖాస్తుకు రశీదు కూడా అందజేశామన్నారు. ఇప్పటివరకు అందిన దరఖాస్తుల్లో 3.27 లక్షల దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేశామని, మిగిలిన వాటిని కూడా వీలైనంత త్వరగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి తెలిపారు.

## మహంకాళి ఆలయ పరిసరాల్లో

# ఎమ్మెల్యే తలసాని పర్యటన

**సికింద్రాబాద్..** ఉజ్జయిని మహంకాళి బోనాల పండుగ నేపథ్యంలో మాజీ మంత్రి సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆలయ పరిసర ప్రాంతాలలో పర్యటించారు. మహంకాళి బోనాలు ఉత్సవాలను ఘనంగా జరపాలని ఆయన కోరారు. అన్ని శాఖల అధికారులతో కలిసి ఆయన ఆలయ ప్రాంగణంలో తిరుగుతూ ఇటీవల నెలకొన్న సమస్యలను పండుగ లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు లక్షలాదిమంది ప్రజలు తెలుగు రాష్ట్రాలతో పాటు వివిధ ప్రాంతాల నుండి రానున్న నేపథ్యంలో ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేయాలని కోరారు. భక్తుల సౌకర్యార్థం ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈనెల 29న ఘటాల ఊరేగింపు, వచ్చేనెల 13 14వ తేదీలలో బోనాలు రంగం కార్యక్రమం జరగనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ సంతోషంగా బోనాల పండుగను ఘనంగా జరుపుకోవాలని అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఆలయ పరిసర ప్రాంతాలలో ఉన్న టాయిలెట్లు సిసి రోడ్లు క్యూ లైన్ లను ఆయన పర్యవేక్షించారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ బోనాల ఉత్సవాలను విజయవంతం చేయాలని అన్నారు

## శ్రీశైలం హాస్పటల్ పరిధిలో

# స్వర్ణాంధ్ర , స్వచ్ఛంద్ర కార్యక్రమం

**శ్రీశైలం** శనివారం రోజు శ్రీశైలం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మెడికల్ ఆఫీసర్




ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర,స్వచ్ఛంద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర కార్యక్రమంలో భాగంగా మండల హాస్పటల్ పరిధిలో గల పరిసరాలు మరియు గదులను శుభ్రం చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీశైలం నాలుగవ సచివాలయం పరిధిలో పనిచేయుచున్న ఆశా కార్యకర్తలు,మెడికల్ ఆఫీసర్, పి హెచ్ ఎన్, సూపెర్వైజర్, హెల్త్ అసిస్టెంట్, ఎమ్ ఎల్ హెచ్ పి, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ జాతిపిత

# ప్రొఫెసర్ జయశంకర్ సార్

**- కాంస్య విగ్రహాన్ని అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు చేయాలి.**
**- విశ్వకర్మ జేఏసీ**



తెలంగాణ జాతిపిత సిద్ధాంతకర్త స్ఫూర్తి ప్రదాత ప్రొఫెసర్ జయశంకర్ సార్ నిలువెత్తు కాంస్య విగ్రహాన్ని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర విశ్వకర్మ జేఏసీ చైర్మన్ రాయబండి పాండురంగ చారి ప్రభుత్వాన్ని డిమాండ్ .శనివారం రోజున హైదరాబాద్ అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ జాతిపిత జయశంకర్ సార్ 14వ వర్ధంతి సందర్భంగా విశ్వకర్మ జేఏసీ పక్షాన ఘనంగా నివాళులర్పించడం జరిగిందిఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాండురంగ చారి హాజరై ప్రసంగిస్తూ జయశంకర్ సార్ అంటే జాతిపిత,జాతిపిత అంటే తెలంగాణ అని తెలంగాణ రాష్ట్ర సాధనలో ముఖ్యపాత్ర వహించారని,తెలంగాణ ఎన్నో దశాబ్దాలుగా వివక్షతకు, అసమానతలకు,గురై అన్యాయాన్ని ప్రాణాలు సైతం లెక్కచేయకుండా నాలుగు కోట్ల జనం భవిష్యత్తు కోసం, వారి బతుకు రాతను మార్చడం కోసం,ఆత్మగౌరవం కోసం, తన జీతాన్ని,జీవితాన్ని ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం, నీళు ,, నిధులు, నియామకాలే యజెండగా ముందుకు నడిపించిన చరిత్ర జాతిపిత జయశంకర్ సార్ అని అన్నారు . తెలంగాణ రాష్ట్రంలో విశ్వకర్మ పంచదాయల వృత్తులు ప్రపంచీకరణ విధానాల వల్ల వృత్తులు నిర్వీరమై, అర్థాలతో అలమటిస్తూ, ఆత్మహత్యలకు దారితీస్తున్నాయని, వీరికి ప్రత్యేకమైన బడ్జెట్ ఏర్పాటు చేసి జనాభా ధామాషా ప్రకారం నిధులు కేటాయించి, ఆర్థికంగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

## యోగా మన పురాతన వారసత్వ సంపద..



**ఇబ్రహీంపట్నం** యోగా మన పురాతన వారసత్వ సంపద అని, ఆత్మను, శరీరాన్ని ఏకం చేసే కార్యం యోగాను పాటిద్దాం అని బువనగిరి మాజీ పార్లమెంట్ సబ్యులు బూర నర్సయ్య గౌడ్ పిలుపు నిచ్చారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం తుర్కంజల్ మున్సిపాలిటీలోని శాంతినికేతన్ స్కూల్ గ్రౌండ్‌లో నిర్వహించిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన యువతను, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ శారీరక మానసిక ఒత్తిడిని తగ్గించే యోగాను నిత్యం ఆచరిస్తు ప్రపంచానికి మన సంస్కృతి యొక్క గొప్పతనాన్ని చాటుదామన్నారు.×"యోగత్ ఆరోగ్యం భవతి"×యోగా అనేది మనసు, శరీరం మరియు ఆత్మను సమతుల్యం చేసే దివ్య సాధనం. భగవద్గీతలో శ్రీకృష్ణుడు "సమత్వం యోగ ఉచ్యతే" (2.48) అని, సమతుల్యతే యోగమని ఉపదేశించారు. కర్మ యోగ, జ్ఞాన యోగ, భక్తి యోగ, ధ్యాన యోగల ద్వారా జీవితంలో శాంతి, స్థిరత్వం మరియు ఆరోగ్యాన్ని సాధించవచ్చని గీత సూచిస్తుందన్నారు.ప్రతిరోజూ యోగాసనాలు, ప్రాణాయామం, ధ్యానం సాధన ద్వారా ఒత్తిడిని అధిగమించి, ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చు. ముఖ్యంగా యువత, విద్యార్థులు ఆరోగ్యం, మానసిక ఏకాగ్రత మరియు ఉన్నత లక్ష్యాల సాధన కోసం యోగాన్ని అలవరచుకోవాలని కోరాను.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిరంతర కృషి ఫలితంగా యోగా ఈ రోజు ప్రపంచవ్యాప్త ఉద్యమంగా మారి, గ్లోబల్ హార్మోనీ మరియు శాంతికి సాధనంగా రూపొందిందన్నారు.

# మారాల్సింది ప్రజలే ప్రభుత్వాలు కాదు

## విద్యహక్కు చట్టం ఏం చెబుతోంది.?
## ప్రశ్నించడం మర్చిపోయినా తల్లిదండ్రులు

సమాజంలో ఎప్పుడైనా ఎక్కడైనా ఏం జరిగినా ప్రభుత్వాలను తిట్టడం సర్వసాదరణమైనది. ప్రభుత్వాలే ఏదైనా చేయ్యగలుగుతాయి. సాధారణ మనుషులు ఏం చేయ్యలేరు అనుకోవడం అవివేకం. ప్రభుత్వాలను ఎన్నుకునేదే సామాన్యుడు అన్న విషయం మరిచిపోవదు. అలాంటి సమాన్యుడు నేడు సమాజంలో అనేక సమస్యలకు గురౌతున్నాడు. అందులో ముఖ్యమైనది విద్య. నేటి కాలంలో ఆంగ్లం ప్రపంచాన్ని ఏలుతోంది. దీని కారణంగానే పేదవాడి నుంచి మొదలుకుని అందరూ ఆంగ్ల విద్యకై పరుగులు పెడుతున్నాడు. ఆంగ్ల విద్య మోజులో పడి ప్రభుత్వ పాఠశాలను పూర్తిగా మరిచిపోతున్నాడు. ఉన్నదాంట్లో చిన్న స్కూల్? అయినా పరావాలేదు. ప్రైవేటే కావాలి అని ఆలోచిస్తున్నారు. మరి ఆ ప్రైవేటు స్కూల్స్ లో సరిగ్గా చెప్పినా చెప్పకపోయినా.. దానిపేరు మాత్రం గొప్పదే..

ఒకప్పుడు విద్యార్థి చదవక పోతే సారూ మా పిల్లగాడు సదువుత లేడు ఏం సదువు జెప్తున్నావో ఏమో సదవకుంటే నాలుగు బాదైనా సరే సారు ఓయిల్? బర్గ తీసుకుని కొట్టి మరి సదివించు. అని ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను అప్పజెప్పి తల్లిదండ్రులు పొలంకి వెళ్లేవారు. నేటి కాలంలో ప్రైవేటే పాఠశాలల్లో విద్యార్థులు చదవకుంటే మీ పిల్లాడు చదవడం లేదు. ట్యూషన్? కి పంపించండని టీచర్లే విద్యార్థుల తల్లిదండ్రులకు చెబుతున్నారు. ఇక్కడ స్కూల్? ఫీజ్?, అక్కడ ట్యూషన్? ఫీజు అన్ని కట్టలేక తల్లిదండ్రులు జుట్టు పీక్కోవాల్సి వస్తుంది. పోని పిల్లల్ని వదిలేసి పనికి పోదామన్న కుదరదు. వారిని స్కూల్? కి పంపించి స్కూల్? నుండి తీసుకురావడానికి కచ్చితంగా తల్లి లేక తండ్రి వెళ్లాల్సిందే. ఇలాంటి పరిస్థితుల్లో సామాన్యుడు చేయాల్సింది ఏంటీ? విద్య హక్కు చట్టం ఏం చెబుతోంది. తెలుసుకుందాం..

### విద్యహక్కు చట్టం ఏం చెబుతోంది?

విద్యా హక్కు చట్టం, 2009లోని సెక్షన్ 12 ప్రకారం, ప్రైవేట్, అన్‌ఎయిడెడ్ పాఠశాలలు తమ ప్రారంభ స్థాయి సీట్లలో (అంటే, తరగతి 1లో) కనీసం 25% ఆర్థికంగా బలహీన వర్గాలు, నుకబడిన వర్గాల (%జుబొ/ఙ+%) పిల్లలకు రిజర్వ్ చేయాలి. ఈ పాఠశాలలు ఈ పిల్లలకు తప్పనిసరి ఉచితప్రాథమిక విద్యను అందించాల్సిన బాధ్యత ఉంది. సెక్షన్ 12(2) ప్రకారం, ఈ పిల్లలపై చేసిన ఖర్చును ప్రభుత్వం పాఠశాలలకు తిరిగి చెల్లిస్తుంది.రాష్ట్రం చేసే ప్రతి బిడ్డ ఖర్చు మేరకు లేదా పాఠశాల వసూలు చేసే వాస్తవ మొత్తం, ఏది తక్కువైతే అది. దీనికోసం విద్యార్థులు ముందుగా ఆన్? లైన్లో పేర్లు రిజిస్ట్రేషన్? చేసుకుని సమీప పాఠశాలను ఎంపిక చేసుకుని ప్రవేశం పొందాలి. అధికారులు ప్రచారం చెయ్యక. తల్లిదండ్రులకు అవగాహన లేక ప్రైవేటు, కార్పొరేట్? పాఠశాలల్లో ఏటా ఉచిత సీట్లు మిగిలిపోతున్నాయి. విద్యా హక్కు చట్టాన్ని ఖచ్చితంగా అమలు చేయాలంటూ సుప్రీంకోర్టు తాజాగా వెలువరించిన తీర్పు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తోంది. ఈ తరహా చట్టం చాలా మంచిదని, అందువల్ల ఈ చట్టాన్ని అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో ఖచ్చితంగా అమలు చేసి తీరాలంటూ సుప్రీం సంచలనాత్మక తీర్పును వెలువరించింది. ఈ తీర్పుతో దేశంలోని అన్ని ప్రైవేటు పాఠశాలలు పేద విద్యార్థులకు తమ సీట్లలో 25 శాతం ఖచ్చితంగా కేటాయించాల్సి ఉంది.

### ప్రైవేట్ స్కూల్స్ దందాను ఆపేది ఎవరు?

ప్రైవేటు విద్య సంస్థల నుంచి బుక్స్, దుస్తులు, షూ లాంటివి కొనకూడదు. ఇలాంటి వాటిని పూర్తిగా తల్లిదండ్రులు వ్యతిరేకించాలి. అంతేకాదు. ప్రత్యేకంగా దుకాణం నుంచి కొనమని పాఠశాల చెప్పిన కొనకూడదు. తల్లిదండ్రులు తమ పిల్లల కోసం పుస్తకాలు, దుస్తులు ఎక్కడైనా కొనవచ్చని గుర్తించుకోండి.ఏదో సినిమాలో చెప్పినట్టు ఎవరో వస్తారని ఏదో చేస్తారని కూర్చొంటే సమస్యలు పురిష్కారం కావు. మీ సమస్యను మీరే తేల్చుకోండి.. ఎవరో ఏదో అనుకుంటారని వీళ్లతో గొడవెందుకని భయపడకండి. ప్రభుత్వాలే అన్ని చెయ్యాలి అంటే కుదరదు. స్వాతంత్ర్యాన్ని ఏ ప్రభుత్వం తీసుకురాలేదు. ప్రజలు, విప్లవ కారులేనన్న సంగతి మరవ కూడదు.



**కవిరత్న అమీనా కలందర్**
**సీనియర్ జర్నలిస్టు**

## ఆయుష్మాన్ ఆరోగ్య మందిర సేవల్లో

# జగిత్యాల జిల్లా రాష్ట్రంలో అగ్రగామి



**జగిత్యాల, జూన్ 21:** ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య ఉప కేంద్రాలు, అందించే ఓపి, వెల్ నెస్ సేవలు, జాస్ కమిటీ సమావేశాలు ఇతర అన్ని రకాల సేవలలో రాష్ట్రం మొత్తంలో జగిత్యాల జిల్లా వరుసగా ఏప్రిల్ మరియు "మే" మాసాల్లో స్థిరమైన సేవలు అందిస్తూ అగ్రస్థానంలో నిలవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, జిల్లాలో ప్రతినెల ప్రోగ్రాం అధికారులు, జాతీయ ఆరోగ్య మిషన్ ప్రాజెక్టు అధికారితో పాటు, జిల్లా కార్యాలయంలోని సిబ్బంది, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉపకేంద్రాలను సందర్శిస్తూ, రికార్డులను తనిఖీ చేస్తూ ఆరోగ్య సేవలు మెరుగుపరచడానికి, సిబ్బందికి ఎప్పటికప్పుడు తగిన సూచనలు చేస్తూ తోడ్పాటునందించడం, సిబ్బంది అందరూ కూడా సహకరించడం వల్ల అభివృద్ధి సాధ్యమైనది అని, అలాగే కాలానుగుణ వ్యాదుల నివారణ, నియంత్రణలో జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ ఆదేశాల మేరకు ప్రతిరోజూ సిబ్బంది, జ్వర సర్వే నిర్వహించడం, డ్రై-డే, పాటించేలా చేయడం, గతంలో జ్వరాలు అధికంగా నమోదైన ప్రాంతాలను ముందుగానే గుర్తించి తగిన చర్యలు చేపట్టడం, గ్రామ మండల స్థాయిలో వివిధ ప్రభుత్వశాఖలు, స్వచ్ఛంద సేవా సంస్థలు , మహిళా సంఘ సభ్యులు, యువజన సంఘ సభ్యులను బాగస్వామ్యం చేస్తూ, ప్రజలను చైతన్య పరిచే కార్యక్రమాలు చేపట్టడం జరుగుచున్నది. జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, మరియు ఇతర ఉన్నతాధికారులు విరివిగా క్షేత్ర ప్రర్యటనలు చేయడం ద్వారా వైద్య ఆరోగ్య సేవల్లో గననీయమైన అభివృద్ధి సాధ్యమైంది. ఇందులో భాగస్వామ్యులైన, అధికారులకు, వైద్యాధికారులకు, ప్రోగ్రామ్ అధికారులు, పర్యవేక్షకులు,సిబ్బందికి, అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ , సేవల్ని ఇలాగే కొనసాగించి జిల్లా ప్రజలందరికీ మెరుగైన ఆరోగ్య సేవలందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప ఆరోగ్య అధికారి డా. ఎన్. శ్రీనివాస్ ప్రోగ్రాం అధికారులు డా. సమ సమీయుద్దీన్, డా. ఏ. శ్రీనివాస్, డా. అర్చన, డా. జైపాల్ రెడ్డి, జాతీయ ఆరోగ్య మిషన్ జిల్లా ప్రాజెక్టు అధికారి తులసి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

**- జిల్లా ఎస్పి అశోక్ కుమార్**



**జగిత్యాల** పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జిల్లా పోలీసు ప్రదాన కార్యాలయం ఏర్పాటు చేసిన యోగ కార్యక్రమంలో జిల్లా ఎస్పి ,పోలీస్ అదికారులు, సిబ్బంది పాల్గొన్నారు.మంగళవారం ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... యోగ విద్య ఒక అద్భుతమైన ప్రక్రియగా అభివర్ణిస్తూ, మన భారతావని ప్రపంచానికి అందించిన ఆరోగ్య ఫలం యోగ అని పేర్కొన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా నిత్యం బిజీ బిజీ గా ఉండే అధికారులు, సిబ్బంది నిత్యం యోగా సాధనతో తమ ఆరోగ్యంపై పట్టుసాధించన్నారు. నిత్య జీవితంలో యోగాను భాగంగా చేసుకోవడం వలన ఆరోగ్యంగా జీవించవచ్చని, ఇందులో ఎటువంటి సందేహం లేదని అన్నారు. యోగా వల్ల మనదేశానికి ప్రపంచంలో ఒక మంచి స్థానం వచ్చిందని, ఇది ప్రతీ భారతీయుడు గర్వపడే అంశం అని, యోగ వల్ల జరిగే లాభాలు గురించి వివరించారు. అధికారులు, సిబ్బంది నిత్యం విధినిర్వహణలో ఉండటం వలన తమ ఆరోగ్యం పట్టించుకోకపోవడంతో ఎన్నో రకాల అనారోగ్యాలకు గురవుతున్నారని ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలకు సమర్థవంతంగా సేవలందించగలమని అన్నారు. మిగతా ఎక్సర్సైజ్ లగా కాకుండా , ఎక్కడైనా, ఎలాంటి వ్యాయామ పరికరాలు అవసరం లేకుండా ఆరోగ్యాన్ని మానసిక సమతుల్యత లభించే ఏకైక మార్గం యోగ అని అన్నారు. యోగా ద్వారా మెరుగైన జీవనం, అద్భుతమైన శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యం, ఉత్తమ ఆలోచనలు కలుగుతాయన్నారు. అధికారులు,సిబ్బంది యోగాను దైనందిన జీవితంలో ఒక భాగంగా మార్చుకోవడం ద్వారా ఆనందకర జీవితాన్ని పొందగలరని అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతి రోజూ అరగంట పాటు యోగా చేస్తే చాలా వరకూ లైఫ్ స్టయిల్ అనారోగ్యం పాలుకాకుండా ఉండవచ్చనన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ భీమ్ రావు, డిఎస్పీలు రఘు చందర్,రాములు, ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, ఆరిఫ్ అలీ ఖాన్ , శ్రీధర్, రామ్ నరసింహా రెడ్డి, అనిల్ కుమార్, సుధాకర్,కరుణాకర్,రవి,సురేష్,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్, వేణు, సైదులు, ఎస్సైలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి

# వైద్య ఖర్చుల కొరకు తక్షణ సహాయం

**గాయపడ్డ రాములు భార్యకు అందజేసిన రెవెన్యూ అధికారులు**



ఎల్లారెడ్డిపేట( ప్రశ్న న్యూస్) తహశీల్దార్ కార్యాలయం లో విలేజ్ రెవిన్యూ ఉద్యోగిగా పనిచేస్తున్న బాధ పెద్ద రాములు తహశీల్దార్ కార్యాలయం కు విధులు నిర్వహించడానికి వెళ్తున్న క్రమంలో ద్విచక్ర వాహనం డీ కొట్టిన సంఘటనలో తీవ్రంగా గాయపడిన పెద్ద రాములు భార్యకు రాములుకు తక్షణ వైద్య ఖర్చుల కింద 20 వేల రూపాయలు మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ శ్రవణ్ అందజేశారు. వి ఆర్ ఏ మంగూరపు అశోక్, మున్నూరు కాపు సంఘ నాయకులు నంది కిషన్, బాధ రమేష్ తదితరులు ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు.

## రిటైర్డ్ హెడ్మాస్టర్ మృతికి ఎమ్మెల్సీ గోవింద్ రెడ్డి నివాళులు



**బద్వేలు** బద్వేలు నియోజకవర్గంలోని బద్వేలు మండలానికి చెందిన నంది పల్లె గ్రామ వాస్తవ్యులు రిటైర్డ్ హెడ్మాస్టర్ పంగా సుబ్బారెడ్డి మరణించిన విషయం తెలుసుకొని వారి స్వగృహం కు వెళ్లి పార్థివదేహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించిన ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి అధైర్యపడవద్దు ధైర్యం చెప్పారు ఎమ్మెల్సీ మాట్లాడుతూ సుబ్బారెడ్డి విద్యారంగంలో విశేష సేవలు అందించారని, సమాజానికి ఆదర్శంగా నిలిచిన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పోకల మల్లేశ్వర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు వెంకటేశ్వర రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు వీరారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రామస్వామి రెడ్డి, మండలం వైస్ ఎంపీపీ చిన్న సుబ్బారెడ్డి,జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి, గ్రామస్తులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## వందరోజుల ప్రణాళికలో

# సంపూర్ణ ఆరోగ్య సంరక్షణ

**జగిత్యాల మున్సిపల్ ఉద్యోగులు**



**జగిత్యాల :** సంపూర్ణ ఆరోగ్య రక్షణలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ను ఘనంగా జరుపుకొంటుండగా జగిత్యాల మున్సిపల్ ఆధ్వర్యంలో సంపూర్ణ ఆరోగ్య రక్షణ చర్యలు చేపట్టారు. జగిత్యాల మున్సిపల్ ఆధ్వర్యంలో చేపట్టిన వందరోజుల ప్రణాళిక లో 20 వ రోజు మెప్మా, సిబ్బంది స్ట్రీట్ వండర్ ఫుడ్స్ ఫెస్టివల్ ను చేపట్టి పాత బస్టాండ్ లో నాణ్యమైన తినుబంధారాలను, ప్రాచీన రుచులను ప్రజలకు పరిచయం చేస్తూ, విక్రయిస్తూ నాసిరకానివి తింటే రోగాలపాలవుతారనే సందేశాన్ని ప్రజలకు చేరవేశారు. పాత బస్టాండ్ లో మెప్మా ఆధ్వర్యంలో చేపట్టిన ఫుడ్ ఫెస్టివల్ చూపరులను ఆకట్టుకొంది. ఇదిలావుంటే జగిత్యాల పట్టణ ప్రజలందరికి సుపరిచితమైన గంజ్ నాలా శుభ్రం చేయడం చూడని వారెందరో. ఇలాంటి గంజ్ నాలాను వంద రోజుల ప్రణాళిక లో భాగంగా మున్సిపల్ శానిటేషన్ సిబ్బంది క్లిన్ చేస్తుండడం ఆ ప్రాంత ప్రజలకు ఎంతో సంతోషాన్ని పెంచింది. ఓవైపు యోగాతో సంపూర్ణ ఆరోగ్యం కోరడం మరోవైపు మున్సిపల్ ఆధ్వర్యంలో చేపట్టిన ఫుడ్ ఫెస్టివల్, గంజ్ నాలా క్లినింగ్ మరోవైపు సంపూర్ణ ఆరోగ్యాన్ని కోరాడమేనని స్థానికులు అంటున్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ ను తెలంగాణ జాతిపితగా ప్రకటించాలి

**- రాష్ట్ర ప్రభుత్వానికి సామాజిక కార్యకర్త విజ్ఞప్తి**




మంథని ( ప్రశ్న న్యూస్) ప్రత్యేక తెలంగాణ ఏర్పాటులో కీలక పాత్ర పోషించి హుయత్మకంగా ఉద్యమకారులను ముందుండి నడిపించిన ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా తెలంగాణ జాతిపితగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలని సామాజిక కార్యకర్త, మంథని విద్యార్థి సంఘం నాయకుడు బెజ్జంకి దిగంబర్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో తొలి దేశ మలిదశ ఉద్యమాల్లో ఎప్పటికప్పుడు ఉద్యమకారులకు దిశా నిర్దేశం చేస్తూ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు త్రికరణ శుద్ధితో పనిచేసిన గొప్ప నాయకుడు జయశంకర్ అని ఆయన కొనియాడారు. ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత జరిగిన రాజకీయాల్లో ఆయన సేవలను గుర్తించే వారే కరువయ్యారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమకారులకు ప్రత్యేక గుర్తింపునిస్తున్న ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని జయశంకర్ సేవలకు గుర్తుగా ఆయనను తెలంగాణ జాతిపితగా ప్రకటించాలన్నారు. ఎక్స్(%శ%) వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటి ఇండస్ట్రీస్ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు లను ఆయన కోరారు.

# ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు



మంథని ( ప్రశ్న న్యూస్) మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మంథని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాధుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించినారు ఈ కార్యక్రమం లో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాదుల శ్రీకాంత్, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్, గోటికారి కిషన్ జి, పూసల బాలాజీ మాట్లాడుతూ. తెలంగాణ స్వయంపాలనా స్వాప్నికుడు, స్వరాష్ట్రం కోసం సాగిన ఉద్యమాల్లో భావజాల వ్యాప్తికి తన జీవితాంతం కృషి చేసిన ప్రొఫెసర్ జయశంకర్, తెలంగాణ చరిత్రలో చిరకాలం నిలిచిపోతారని వారు తెలిపారు. మన నీళ్ళు మనకు, మన నిధులు, మన ఉద్యోగాలు మనకు రావాలని తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసిపడేలా ముందుండి నడపాలని, ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కార్యాచరణలో పడుతున్నదని, ప్రొఫెసర్ జయశంకర్ ఆలోచనలకు అనుగుణంగా తెలంగాణలో సబ్బండ వర్గాలు స్వయం సమృద్ధిని సాధిస్తున్నాయని వారు అన్నారు.ఒక్కొక్క రంగాన్ని సరిదిద్దుకుంటూ, దేశంలోని ఇతర రాష్ట్రాలతో అభివృద్ధిలో తెలంగాణ పోటీపడుతున్నది.నూతన తెలంగాణ రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడమే జయశంకర్‌కు నిజమైన నివాళి అని వారు అన్నారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమానికి ఊపిరే జయశంకర్ సార్...

**- సాధించుకున్నతెలంగాణను అభివృద్ధి చేసుకున్నం**

**- జయశంకర్ సార్ ఆశయాలతో ముందుకు వెళ్తాం**

**- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్టమధూకర్**



మంథని ( ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తుదిశ్వాస వరకు పోరాటం చేసిన ఉద్యమ పితామహుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ మలిదశ ఉద్యమానికి ఊపిరి పోశారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. శనివారం ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా మంథని పట్టణంలోని జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం జయశంకర్ సార్ సారధ్యంలో మాజీ సీఎం కేసీఆర్ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లారని గుర్తు చేశారు. పోరాటయోధుడే నాయకుడైతే పరిపాలన ఎలా ఉంటదో పదేళ్లు చూపించారని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలోకీలక పాత్ర పోషించిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయాలు, లక్ష్యాలతో పరిపాలన అందించారని అన్నారు. జయశంకర్ సార్ ఉద్యమాలు, ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఉద్యమకారుడిపై ఉందన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఉద్యమ స్ఫూర్తితో ముందుకెళ్తామని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# సైబర్ నేరాల నివారణ దిశగా ప్రజలు అవగాహన కలిగి ఉండాలి

**- బోయినిపల్లి ఎస్సై బి రాజ్ కుమార్**




బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్)రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని వరదవెల్లి గ్రామంలో శనివారం బోయినిపల్లి ఎస్సై రాజ్ కుమార్ ఆధ్వర్యంలో "కమ్యూనిటీ పోలీసింగ్" సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో స్థానిక ప్రజలకు ట్రాఫిక్ నియమాలు, గంజాయి లాంటి మత్తు పదార్థాల వినియోగం ద్వారా సంభవించే పరిణామాలు, అలాగే సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్సై రాజ్ కుమార్ మాట్లాడుతూ ఆన్లైన్ సైబర్ నేరాలను నిరోధించేందుకు ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, యువత మత్తు పదార్థాలకు, మద్యానికి బానిసై తమ ఉజ్వల భవిష్యత్తు ను నాశనం చేసుకోవద్దని సూచించారు.అలాగే, సామాజిక మాధ్యమాల వినియోగంలో జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, పోలీసుల అవగాహన విషయాలపై ఆసక్తి చూపారు.

# గంజ్ నాలాను క్లిన్ చేస్తూ చరిత్రను తిరగ రాసిన సానిటేషన్ సిబ్బంది

**- మున్సిపల్ కమిషనర్ స్పందన, సానిటరీ ఇన్స్పెక్టర్ గంగిలి మహేశ్వర్ రెడ్డి**

**-సంతోషాన్ని వ్యక్తం చేసిన గంజ్ ప్రాంత ప్రజలు**

జగిత్యాల జిల్లా(ప్రశ్న న్యూస్) సంపూర్ణ ఆరోగ్య రక్షణలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ను ఘనంగా జరుపుకొంటుండగా జగిత్యాల మున్సిపల్ ఆధ్వర్యంలో సంపూర్ణ ఆరోగ్య రక్షణ చర్యలు చేపట్టారు.జగిత్యాల పట్టణ ప్రజలందరికి సుపరిచితమైన గంజ్ నాలా శుభ్రం చేయడం చూడని వారేందరో. ఇలాంటి గంజ్ నాలాను వంద రోజుల ప్రణాళిక లో భాగంగా మున్సిపల్ సానిటేషన్ సిబ్బంది క్లిన్ చేస్తుండడం ఆ ప్రాంత ప్రజలకు ఎంతో సంతోషాన్ని పెంచింది. ఓవైపు యోగాతో సంపూర్ణ ఆరోగ్యం కోరడం మరోవైపు మున్సిపల్ ఆధ్వర్యంలో చేపట్టిన గంజ్ నాలా క్లినింగ్ మరోవైపు సంపూర్ణ



ఆరోగ్యాన్ని కోరాడమేనని స్థానికులు అంటున్నారు. ఈ



కార్యక్రమంలో జగిత్యాల మున్సిపల్ కమిషనర్ స్పందన సానిటరీ ఇన్స్పెక్టర్ గంగిలి మహేశ్వర్ రెడ్డి ,పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు .

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం






కూకట్ పల్లి (ప్రశ్న న్యూస్)అంతర్జాతీయ యోగా దినోత్సవం ఎబివిపి కూకట్ పల్లి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. శనివారం యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మియాపూర్ శాఖలో ఏర్పాటు చేసిన కార్యక్రమమానికి ముఖ్య అతిధిలు గా ఎబివిపి రాష్ట్ర అధ్యక్షుడు జానారెడ్డి ,డాక్టర్ యోగా నారాయణ్ పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరు జీవితం లో యోగాను భాగస్వామ్యం చేసుకువాలి అని, యోగాతోనే మానసిక ప్రశాంతత దొరుకుతుంది అని తెలిపారు. యోగా నాకోసం నేను దేశం కోసం అని అన్నారు.కార్యక్రమం లో విద్యార్థి నాయకులు 3000 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ జాతిపితకు నివాళులు అర్పించిన:ముద్దం



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) ఓల్డ్ బోయిన్ పిల్లి డివిజన్ పరిధిలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించారు.అలాగేడివిజన్ కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్ నేతృత్వంలో పార్టీ కార్యాలయం ప్రాంగణంలో ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా ఉద్యమకారులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జై తెలంగాణ జై జై తెలంగాణ అంటూ పెద్ద ఎత్తున నినాదాలతో హెూరెత్తించారు.అనంతరం ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు స్థానిక కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్.డివిజన్ పరిధిలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేసి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ జై తెలంగాణ అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కర్రె జంగయ్య,నియోజకవర్గం మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ ఎజాజ్ భాయ్,సీనియర్ ఉద్యమకారులు పోచయ్య, డివిజన్ జనరల్ సెక్రెటరీ హరినాథ్.అనంతరం జయశంకర్ కాలనీలో ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా స్థానికులతో నివాళులు అర్పించిన ముద్దం.కనుక రాజు. ఫిరోజ్ ఖాన్ ఐలయ్య, టి.శ్రీను, చందు, రాజు, శ్రీనివాస్, కొండయ్య, అశోక్, రజిని, ఏ.నరసింహ రాయుడు, గంగాధర్, సదానంద్,పూల స్వామి గోపాల్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు. కూకట్పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో ఓల్డ్ బోయిన్ పిల్లి డివిజన్ శాంతినికేతన్ కాలనీలో సివరేజ్ 125 మీటర్స్ లైన్ 18 లక్షల రూపాయలతో పనులు ప్రారంభించిన కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్.ఈ కార్యాలయంలో వాటర్ వర్క్స్ మేనేజర్ తేజ,సూపర్వైజర్ లక్ష్మణ్ యాదవ్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అధికారులను ప్రశంసా పత్రాలు అందజేసిన జడ్జి రత్న పద్మావతి, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**-జాతీయ మెగా లోక్ అదాలత్ విజయవంతం చేయడంలో కృషి చేసిన పోలీస్ అధికారులు**



జగిత్యాల జిల్లా(ప్రశ్న న్యూస్) రాజీ మార్గాన కేసులను పరిష్కరించడానికి 2025 జూన్ 14 శనివారం నాడు నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్ లో జిల్లా పరిధిలో 2500 కేసుల పరిష్కారానికి కృషి చేసిన పోలీస్ అధికారులు, సిబ్బంది, బార్ అసోసియేషన్ వారిని గౌరవ జిల్లా జడ్జి రత్న పద్మావతి అబినందించారు. జిల్లా కోర్టు ప్రాంగణం లో ప్రశంసా పత్రాలు అందజేశారు.పోలీస్ అధికారులు, బార్ అసోసియేషన్, కోర్టు సిబ్బంది ఎంతో కష్టపడి కేసులలో ఉన్న కక్షిదారులను స్వయంగా కలిసి రాజీ మార్గం రాజ మార్గమని, లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని, ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని అవగాహన కల్పించినందున ఈ కేసులు పరిష్కరించబడినాయని తెలిపారు. గతంలో ఎప్పుడు లేని విధంగా కేసులను పరిష్కరించడంలో చక్కగా వ్యవహరించిన బార్ అసోసియేషన్, పోలీస్ అధికారులను, సిబ్బందిని అభినందిస్తూ రానున్న రోజుల్లో ఇదే స్ఫూర్తితో పని చేయాలని అధికారులను కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, అదనపు జిల్లా జడ్జి నారాయణ, సెక్రటరీ లీగల్ సెల్ జగిత్యాల వెంకట మల్లిక్ సుబ్రమణ్య శర్మ ,ఇతర న్యాయమూర్తులు, బార్ కౌన్సిల్ జగిత్యాల అధ్యక్షులు, జగిత్యాల జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వేతన సవరణ చేయాలని విజ్ఞప్తి:దేవుడు



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ శాఖలో ఉన్న "162"మార్కెట్లల్లో నామినేటెడ్ పదవుల్లో కొనసాగతున్న కమిటీ ఛైర్మన్లకు ప్రభుత్వం నుంచి గౌరవ వేతనం ఇరవై ఐదు వేల రూపాయలు,ముఫై ఐదు వేల రూపాయలు అలవెన్సుల వెసులుబాటు కల్పిస్తున్న విషయం వాస్తవమే కానీ,ఇదే తరహాలో కమిటిలో ఉన్న వైస్ చైర్మన్,కమిటీ సభ్యులకు కూడా గౌరవ వేతనం ఇచ్చి గౌరవిస్తే బాగుంటుందని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ ఛైర్మన్ రాగిరి ఆనంద్ బాబు,వైస్ చైర్మన్ దేవేందర్ ప్రభుత్వం సలహాదారులు వేం నరేందర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు.వాస్తవానికి మార్కెట్లో సమావేశం అయినప్పుడు హాజరుతో సరిపెడుతున్న సాంప్రదాయాన్ని పక్కనబెట్టి వైస్ చైర్మన్ కి సభ్యులకు గౌరవ వేతనం కల్పించాలని ఇరువురు వేం నరేందర్ రెడ్డిని కోరారు.సానుకూలంగా స్పందించిన వేం త్వరలో సిఎం దృష్టికి తీసుకువేళ్తానని హామీ ఇచ్చారు.అలాగే బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ రాగిరి ఆనంద్ బాబు మాట్లాడుతూ త్వరలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని కూడా కలిసి వినతిపత్రం అందజేస్తామన్నారు.

# ఆరోగ్య పరిరక్షణకు యోగ ఎంతో అవసరం

**సద్గురు సాయికుమార్ వెల్లడి**



మేడ్చల్( ప్రశ్న న్యూస్) ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంది దాన్ని కాపాడుకోవడంలో యోగా ఎంతో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది అని సద్గురు సాయి కుమార్ తెలిపారు. శనివారం గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని కండ్లకోయ గ్రామం లో ఇంటర్నేషనల్ యోగాదినోత్సవం సందర్భంగా సాయిగీత ఆశ్రమం వ్యవస్థాపకులు పూజ్యసద్గురు సాయికుమార్ ఆధ్వర్యంలో యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా అనేది శరీరారోగ్యం, మానసిక స్వస్థత, ఆధ్యాత్మిక శాంతిని అందించే మహా విజ్ఞానం అన్నారు. సృష్టిలో ఉన్న 33కోట్ల జీవజంతువులకి ఒక్క ఒక్క యోగాను అనుసరిస్తూ పురాణ ఋషులు వాటిని ఆధారంగా తీసుకొని యోగా విధానాన్ని అభివృద్ధి చేశారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సూర్య నమస్కారం, మండూక యోగ, ప్రాణాయామం, మర్కట యోగా వంటి యోగాసనాలను ప్రదర్శించగా, విభిన్న ప్రాంతాల నుంచి అనేక మంది భక్తులు పాల్గొని లాభం పొందార నీ చెప్పారు.ప్రతి శని, ఆదివారాలు ఉదయం 8 నుండి 9 గంటల వరకు సాయిగీత ఆశ్రమంలో యోగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు.

# నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలకు పురస్కారాలు




మేడ్చల్ (ప్రశ్న న్యూస్) కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా (సిఎస్ఐ) ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే ఉత్తమ పురస్కారాల కార్యక్రమాన్ని 2024%-%2025 సంవత్సరానికి ఘనంగా ప్రకటించింది.ఈ కార్యక్రమాన్ని అనురాగ్ యూనివర్శిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జెఎన్టియుహెచ్, పరిశోధన అభివృద్ధి విభాగపు డైరెక్టర్ డా. ఎ చెన్నకేశవ రెడ్డి మైక్రోసాఫ్ట్ సీనియర్ డైరెక్టర్ పి. భరత్ కుమార్ గౌరవ అతిథిగా హాజరయ్యారు. పరిశోధన, ఆవిష్కరణ, విద్యారంగ సేవలు, సామాజిక సేవలను ప్రోత్సహించే లక్ష్యంతో ఈ పురస్కారాలను అందించారు, ఇందులో భాగంగా ఉత్తమ యాజమాన్యం విభాగానికిగాను జె నరసింహా రెడ్డి, జె త్రిశూల్ రెడ్డి జె త్రిలోక్ రెడ్డికు, ఉత్తమ ప్రిన్సిపాల్ విభాగానికి డా. ఆర్ లోకనాథంకి ఉత్తమ స్టూడెంట్ కౌన్సిలర్ విభాగానికి డా. ఎన్ శ్రీనివాస్ రావు కి, గౌరవ అతిథి పి. భరత్ కుమార్ చేతుల మీదుగా ఈ పురస్కారాలను అందజేశారు.

అలాగే అనురాగ్ యూనివర్సిటీ నిర్వహించిన 24 గంటల హ్యాకథాన్ లో పాల్గొన్న నరసింహా రెడ్డి విద్యార్థులు 2వ స్థానం లో నిలిచి రూ. 5 వేల నగదు బహుమానం అందుకున్నారు. ఈ విజయోత్సవం సందర్భంగా కళాశాల ఛైర్మన్ జె నర్సింహారెడ్డి, కార్యదర్శి జె త్రిశూల్ రెడ్డి , కోశాధికారిజె త్రిలోక్ రెడ్డి , కళాశాల ప్రిన్సిపాల్ డా. ఆర్ లోకనాథం ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# ఉచిత కుట్టు మిషన్లు పంపిణీ

**హాజరైన మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్**



మేడ్చల్ (ప్రశ్న న్యూస్) మైనార్టీ మహిళల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఇందిరమ్మ మహిళా పథకం కింద మేడ్చల్ నియోజకవర్గంలోని మైనార్టీ వర్గాల మహిళలకు విడుదల అయిన 200 ఉచిత కుట్టు మిషన్లు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా నాగారంలోని ప్రభుత్వ మైనార్టీ బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు మహమ్మద్ ముజీబ్ బుద్దీన్ తో కలసి లబ్ధిదారులకు ఉచిత కుట్టు మిషన్లు పంపిణీ చేసినారు.ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ మహిళలకు స్వయం ఉపాధి కల్పించాలన్న లక్ష్యంగా మేడ్చల్ నియోజకవర్గంలోని మైనార్టీ వర్గాల మహిళలకు 200 కుట్టుమిషన్లు అందజేస్తామని తెలిపారు,ఈ పథకం ద్వారా వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు,స్వయం ఉపాధిని ప్రోత్సహించేందుకు అవకాశం లభిస్తుంది.ముఖ్యంగా నిరుద్యోగ మహిళలు దీని ద్వారా లబ్ధి పొందుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్ ,జిల్లా రిజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి ,మండల, మేడ్చల్ మున్సిపల్, కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు, వేముల శ్రీనివాస్ రెడ్డి ,కోల కృష్ణ యాదవ్, ముప్పు రామారావు ,మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ ,సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ,మామిడ్ల ముత్యాలు యాదవ్ ,యాష్కి శంకర్ గౌడ్ గారు,వేముల శ్రీనివాస్ రెడ్డి గారు ,సాయిపేట్ శ్రీనివాస్ గారు, ఘట్కేసర్ మాజీ ఛైర్మెన్ మల్లి పావని జంగయ్య యాదవ్, నాగారం మున్సిపాలిటీ మాజీ వైస్ ఛైర్మెన్ మల్లేష్ యాదవ్, అనుబంధ సంఘాల అధ్యక్షులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మైనార్టీ సోదరులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి వేడుకలు



మేడ్చల్ (ప్రశ్న న్యూస్)స్వరాష్ట్ర సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేసిన మహనీయుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని పలువురు నాయకులు కొనియాడారు. ఆచార్య కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి సందర్భంగా శనివారం మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని జయశంకర్ చౌరస్తా లో గల జయశంకర్ విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ జయశకర్ సార్ తెలంగాణ సిద్ధాంత కర్త, తెలంగాణ ప్రజల మార్గదర్శి అని కొనియాడారు. ఆ మహనీయు అడుగు జాడల్లో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మల్లేష్ గౌడ్, ప్రవీణ్, కొండల్ రెడ్డి, సాయి, సత్యపాల్ రెడ్డి, యాదగిరి, కేశవరెడ్డి, ఎల్లం, మహిపాల్ రెడ్డి, మోహన్ రెడ్డి. సంజీవరావు. సచిన్, భాష. విష్ణు, అనిల్. కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మనిషి జీవితాన్ని ఆరోగ్యంగా, ఆనందంగా, సాత్వికంగా తీర్చిదిద్దేదే యోగ

**అంతర్జాతీయ యోగ డే సందర్భంగా**

**యోగ అనుభవజ్ఞులు దుంపేన రమేష్**




ఎల్లారెడ్డిపేట (ప్రశ్న న్యూస్) ఒక శక్తివంతమైన సాధనం. మనిషి జీవితాన్ని ఆరోగ్యంగా, ఆనందంగా, సాత్వికంగా తీర్చిదిద్దేదే యోగ అని యోగ అనుభవజ్ఞులు దుంపేన రమేష్ అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎల్లారెడ్డిపేట పోలీస్ శాఖ సీఐ శ్రీనివాస్ గౌడ్, ఎస్సై రమకాంత్ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో బిజెపి పార్టీ మండల శాఖ అధ్యక్షులు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో వేరువేరుగా యోగ అనుభవజ్ఞులు దుంపేన రమేష్ యోగ గురించి తన అనుభవాలను వివరించారు. ఈ సందర్భంగా దుంపెన రమేష్ మాట్లాడుతూ ఒక శక్తివంతమైన సాధనం. ఇది శరీరానికి వ్యాయామం మాత్రమే కాదు, మనసుకు శాంతి, ఆత్మకు జ్ఞానం అందించే అద్భుతమైన మార్గం. ప్రతి ఒక్కరూ రోజులో కనీసం ఒక 30 నిమిషాలు యోగానికి కేటాయించాలన్నారు. దీనివల్ల మనుషులు నయం చేయలేని ఎన్నో సమస్యలను నయం చేయవచ్చు. కానీ, ప్రస్తుత సమాజంలో యోగ యొక్క ప్రాముఖ్యతను మర్చిపోయారన్నారు. ముందు చెప్పినట్టుగానే యోగా అనేది కేవలం వ్యాయామం మాత్రమే కాదు జీవన విధానం. భారత ప్రధాని నరేంద్ర మోడీ కృషి ఫలితంగా, ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ జూన్ 21ని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించిందన్నారు. ఈ ఒక్క ఎగ్జాంపుల్ చాలు యోగ అవసరాన్ని విశ్వవ్యాప్త ప్రాముఖ్యతను తెలియజేయడానికి. "యోగ ఫర్ వెల్-బీయింగ్" అనే నేపథ్యంతో మొదలైన ఈ ఉద్యమం ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందిని ప్రభావితం చేస్తోందన్నారు. యోగ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట సింగిల్ విండో డైరెక్టర్ నేవూరి వెంకట నరసింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగ గిరిధర్ రెడ్డి, బిజెపి నాయకులు మద్దుల బుగ్గారెడ్డి, సత్యం రెడ్డి, బిజెపి పట్టణ అధ్యక్షులు నంది నరేష్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, లెక్చరర్లు, జ్యోతి రావు పూలే డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కంటోన్మెంట్ స్వీకార్ -ఉపకార్ పార్కులో యోగా ఆసనాలు

కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) దేశంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి అన్ని విభాగాల్లో మార్పులు తీసుకురావడంతో పాటు, గత పదకొండు సంవత్సరాల క్రితం "యోగా దినోత్సవాన్ని "ఏర్పాటు చేసి ప్రభుత్వ శాఖల్లోను, ప్రజల చేత క్రమం తప్పకుండా ప్రతి ఏటా నిర్వహిస్తున్నారు. అలాగే అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించు కొని అటల్ బిహారీ వాజ్ పేయి పార్కులో కంటోన్మెంట్ సీఈవో మధుకర్ నాయక్, నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మద, కంటోన్మెంట్ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై యోగ దినోత్సవంలో పాల్గొన్నారు. దాదాపు గంటసేపు ధ్యానం, యోగ, ఆసనాలు చేశారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే ఉదయాన్నే యోగా చేయడం అలవర్చుకోవాలని అన్నారు. యోగ చేయడం మూలంగా మానసిక ప్రశాంతత లభించడంతోపాటు ఒత్తిళ్లను దూరం చేసుకోవచ్చని కంటోన్మెంట్ బోర్డు సిఇవో మధుకర్ నాయక్ అన్నారు. ప్రతి ఒక్కరూ విధిగా యోగా చేయడం ఒక సాధనంగా మార్చుకోవాలని ఆయన సూచించారు.హఠయోగ ఆశ్రమం ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు.

### మేడ్చల్ యోగా డే ఫుల్ జోష్:

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ పాల్గొన్నారు. అలాగే అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించు కొని యోగ గురువు శంకరాచారి ఆధ్వర్యంలో దమ్మాయిగూడ మున్సిపాలిటీలోని సాయి భవాని ఫంక్షన్ హాల్లో యోగ వేడుకలను 21న శనివారం రోజున అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్ గా మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుతం నా వయస్సు 72 ఏళ్ళు.నా ఆరోగ్య రహస్యం ప్రతి రోజూ యోగా చేయడమే," అని తెలిపారు. యోగా వల్ల శరీరం, మనసు కూడా ఆరోగ్యంగా ఉంటుందని ఆయన తెలిపారు.

ఈ సందర్భంగా హఠ యోగ ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు శంకరాచారి మాట్లాడుతూ, యోగా కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాకుండా, మనస్సు, శరీరం, శ్వాసపై నియంత్రణ కలిగించే గొప్ప శాస్త్రమని వివరించారు. యోగాను ప్రతిరోజూ ఆచరించడం వల్ల ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెరిగి, ఒత్తిడి ఆందోళన తగ్గుతుందని అన్నారు. రక్తపోటు మధుమేహం లాంటి దీర్ఘ కాలిక వ్యాధులను నయం చేయడంలో యోగ బ్రహ్మాస్త్రం లా పనిచేస్తుందని తెలిపారు.



చిన్నా పెద్ద తేడా లేకుండా అందరూ యోగ సాధన చేస్తూ ఆయురాగ్యాలతో ఆనందంగా జీవించాలని ఆయన పిలుపునిచ్చారు. భవిష్యత్తులో ప్రజల్లో యోగ పై అవగాహన కల్పించడానికి అనేక కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ యోగా ఆసనాలతో పాటు అందులోని మెళకువలను ఆసక్తిగా నేర్చుకుంటూ చురుకుగా పాల్గొన్నారు.

# యోగా వల్ల మనదేశానికి ప్రపంచంలో మంచి స్థానం వచ్చింది

**- ఇది ప్రతీ భారతీయుడు గర్వపడే అంశం : జిల్లా ఎస్పి అశోక్ కుమార్**

**-జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయం లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం**

**-శారీరకంగా,మానసికంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడు మాత్రమే విధులు సక్రమంగా నిర్వహించగలం**

జగిత్యాల జిల్లా(ప్రశ్న న్యూస్) జగిత్యాల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జిల్లా పోలీసు ప్రదాన కార్యాలఅయం ఏర్పాటు చేసిన యోగ కార్యక్రమంలో జిల్లా ఎస్పి గారు ,పోలీస్ అదికారులు, సిబ్బంది పాల్గొన్నారు.యోగ విద్య ఒక అద్భుతమైన ప్రక్రియగా అభివర్ధిస్తూ, మన భారతావని ప్రపంచానికి అందించిన ఆరోగ్య ఫలం యోగ అని పేర్కొన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా నిత్యం బిజీ బిజీ గా ఉండే అధికారులు, సిబ్బంది నిత్యం యోగా సాధనతో తమ ఆరోగ్యంపై పట్టుసాధించన్నారు. నిత్య జీవితంలో యోగాను భాగంగా చేసుకోవడం వలన ఆరోగ్యంగా జీవించవచ్చని, ఇందులో ఎటువంటి సందేహం లేదని అన్నారు. యోగా వల్ల మనదేశానికి ప్రపంచంలో ఒక మంచి స్థానం వచ్చిందని, ఇది ప్రతీ భారతీయుడు గర్వపడే అంశం అని, యోగ వల్ల జరిగే లాభాలు గురించి వివరించారు. అధికారులు, సిబ్బంది నిత్యం విధినిర్వహణలో ఉండటం వలన తమ ఆరోగ్యం పట్టించుకోకపోవడంతో ఎన్నో రకాల అనారోగ్యాలకు గురవుతున్నారని ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలకు సమర్థవంతంగా సేవలందించగలమని అన్నారు. మిగతా ఎక్సర్సైజ్ లగా కాకుండా , ఎక్కడైనా, ఎలాంటి వ్యాయామ పరికరాలు అవసరం లేకుండా ఆరోగ్యాన్ని మానసిక సమతుల్యత లభించే ఏకైక మార్గం యోగ అని అన్నారు. యోగా ద్వారా మెరుగైన జీవనం, అద్భుతమైన శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యం, ఉత్తమ ఆలోచనలు కలుగుతాయన్నారు. అధికారులు,సిబ్బంది యోగాను దైనందిన జీవితంలో ఒక భాగంగా మార్చుకోవడం ద్వారా ఆనందకర జీవితాన్ని పొందగలరని అన్నారు.

ప్రతి ఒక్కరూ ప్రతి రోజూ అరగంట పాటు యోగా చేస్తే చాలా వరకూ లైఫ్ స్టయిల్ అనారోగ్యం పాలుకాకుండా ఉండవచ్చనన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ భీమ్ రావు, డిఎస్పీలు రఘు చందర్,రాములు, ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, ఆరిఫ్ అలీ ఖాన్ , శ్రీధర్, రామ్ నరసింహా రెడ్డి, అనిల్ కుమార్, సుధాకర్, కరుణాకర్,రవి,సురేష్,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్, వేణు, సైదులు మరియు ఎస్సైలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# రైతు భరోసా నిధులు రాలేదని

# మండిపడ్డాగౌడవెల్లి రైతులు

**మేము ఏం పపం చేసాం**

**అంటున్నరైతులు**

మేడ్చల్( ప్రశ్న న్యూస్) గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలోని గౌడవెల్లి గ్రామంలో రైతులకు రైతు భరోసా నిధులు రావడంలేదని, గుండ్ల పోచంపల్లి పల్లి రైతులకు సైతం రైతు భరోసా నిధులు ఇవ్వాలని గౌడవెల్లి బి ఆర్ ఎస్ యూవ నాయకుడు. రాజ్ గోపాల్ రెడ్డి మండిపడ్డాడు తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా నిధులను ఇతర ప్రాంతాల రైతుల అకౌంట్లో వేస్తున్నారు కానీ గౌడవెల్లి గ్రామానికి ఏ ఒక్క రైతు అకౌంట్లో రైతు భరోసా నిధులను జమ కావడంలేదని రైతులు ఆరోపించారు. ప్రతి జిల్లాలో రెండు విడతలు రైతు భరోసా నిధులు విడుదల చేశారని, మేడ్చల్ జిల్లాలో ని మాత్రం గౌడవెల్లి గ్రామంలోని ఒక్కసారి కూడా రైతు భరోసా నిధులు జమకాలేదని తెలిపారు. అంతేకాకుండా గతంలో రైతు రుణమాఫీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం సగం రైతుల రుణమాఫీ చేసి మిగతా సగం రైతుల యొక్క రుణమాఫీ చేయలేదని ఆరోపించారు. మిగిలిన రైతులను పూర్తిగా రుణమాఫీ చేయాలని కోరారు. మేడ్చల్ జిల్లాలో వరి ధాన్యం పండించలేరా..మేడ్చల్ జిల్లాలో రైతులు లేరా మేడ్చల్ జిల్లా తెలంగాణలో లేదా... ఎందుకు ఇంత పక్షపాతం అంటూ ప్రశ్నించారు. గతంలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పార్లమెంట్ సభ్యులుగా గెలిపించిన ప్రజలు అదే ఈ రోజు మిమ్మల్ని పీసీసీ ప్రెసిడెంట్ స్థాయికి ముఖ్యమంత్రి స్థాయికి తీసుకెళ్లడం జరిగింది, ఆ స్థాయికి తీసుకెళ్లిన మేడ్చల్ మల్కాజ్గిరి రైతులను మరిచిపోవడం బాధాకరమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులను గుర్తుపెట్టుకుని ప్రతి ఒక్క రైతు అకౌంట్లో రైతు భరోసా వెయ్యాలని పార్టీలకు అతీతంగా రైతుల తరపున కోరుతున్నామని తెలిపారు. రెండు మూడు రోజుల్లో రైతుల్లో అకౌంట్లో డబ్బులు వెయ్యని పక్షంలో రైతులతో



కలిసి పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలోని గౌడవెల్లి బి ఆర్ ఎస్ యూవ నాయకుడు రాజ్ గోపాల్ రెడ్డి తో పాటు .తదితర నాయకులు. తెలిపారు.

# స్వర్గీయ బాలప్రసాద్ స్మృతిలో...!

# చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు..!!

**- అన్నార్థులకు అన్నదానం, చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ**

**- మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్**



వేములవాడ, (ప్రశ్న న్యూస్) వేములవాడ పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్టు,మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు వొడ్యాల వేణు మేనమామ, తన బాల్యంలో ఆదరించి, మానవతా విలువలు నేర్పి,తనకు మార్గదర్శకులు స్వర్గీయ రామడుగు బాలప్రసాద్ 11 వ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం "మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్" ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా శనివారం మధ్యాహ్నం లక్ష్మీ గణపతి కాంప్లెక్స్ ముందు, భీమేశ్వర ఆలయం ముందు భక్తులకు, యాచకులకు, అన్నార్థులకు అన్నదాన సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఏరియా హాస్పిటల్,స్థానిక ఆనందరెడ్డి హాస్పిటల్లో చికిత్స పొందుతున్న రోగులకు బ్రెడ్ ప్యాకెట్లు, పండ్ల పంపిణీ చేశారు. వొడ్యాల వేణు మాట్లాడుతూలి "నా బాల్యంలో ప్రతి అడుగునా తోడుగా నిలిచిన వ్యక్తి, నా మామ బాలప్రసాద్ ఆయన నాకు తండ్రి సమానులు,నా మార్గదర్శకులైన స్వర్గీయ బాలప్రసాద్ జ్ఞాపకార్థంగా సామాజిక సేవలు చేయడం నాకు ఒక గొప్ప అనుభూతిని కలిగించింది. ఆయన నుంచి నేర్చుకున్న నైతిక విలువలు నాకెంతో మార్గదర్శకంగా ఉన్నాయని భావోద్వేగంతో తెలిపారు.






### ట్రస్ట్ నిర్వాహకులు మధు మహేష్ మాట్లాడుతూలి

"స్వర్గీయ బాలప్రసాద్ స్మృతిని సజీవంగా నిలిపేందుకు ప్రతీ సంవత్సరం ఇటువంటి మానవతా కార్యక్రమాలు చేస్తూనే ఉంటాం," అని అన్నారు.ఈ కార్యక్రమాల్లో గజ్జెల శ్రీనివాస్, పొలాస రాజేందర్, గొండ ప్రసాద్, పసుల శ్రీనివాస్, తదితర ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# కన్నప్పకు దారి దొరికేసింది



ఇంకో వారం రోజుల్లో విడుదల కాబోతున్న కన్నప్ప మంచు విష్ణుకి చాలా ప్రెస్టీజియస్ మూవీ. ప్రమోషన్ల పరంగా తన శక్తివంచన లేకుండా కష్టపడిన వైనం మీడియాలో కనిపిస్తోంది. దుబాయ్ కెళ్ళి మరీ ఈవెంట్ చేయడం ఎంత కమిట్ మెంట్ ఉందో తేటతెల్లం చేస్తోంది. హైదరాబాద్ లో జరగబోయే ప్రీ రిలీజ్ ఈవెంట్ తో దీన్ని పతాక స్థాయికి తీసుకెళ్లే ప్లాన్ లో ఉన్న విష్ణు దానికి ప్రభాస్ ని గెస్టుగా తీసుకొచ్చే ప్రయత్నాల్లో ఉన్నాడు. ఎంతవరకు సఫలీకృతమవుతాడో వేడుక జరిగే రోజే తెలియనుంది. అయితే ఇప్పుడు టాపిక్ ఇది కాదు. కుబేరకొస్తున్న స్పందన కన్నప్పకు కొత్త ఉత్సహాన్ని ఇచ్చేలా ఉంది.ఎందుకంటే గత కొన్ని వారాలుగా థియేటర్ల దగ్గర వాతావరణం చూసి బయ్యర్లు, నిర్మాతలు టెన్షన్ పడ్డారు. ప్రేక్షకులు సినిమాలు చూసే మూడ్ లో లేరని, ఇప్పట్లో మార్పు వచ్చేలా లేదని ఏవేవో విశ్లేషణలు చేసుకున్నారు. కొందరు ఏకంగా రివ్యూలే దెబ్బ కొడుతున్నాయని స్టేట్ మెంట్ ఇచ్చారు. అవన్నీ తప్పని కుబేర నిరూపించింది. రెగ్యులర్ మాస్ సినిమా కాకపోయినా జనం ఆదరిస్తున్న తీరు కళ్ళముందు కనిపిస్తోంది. ఏపీలోని ప్రధాన కేంద్రాల్లో 75 రూపాయల హైక్ ఇచ్చినా హౌస్ ఫుల్స్ పడటమే దానికి నిదర్శనం. పాజిటివ్ టాక్ వస్తే చాలు జనాలు మధ్యాన్నం షోల నుంచే పెరగడం ప్రారంభమవుతుందని ప్రూవ్ చేసింది.

జూన్ 27న కన్నప్పకు కావాల్సింది ఇలాంటి టాకే. ప్రభాస్ ఇమేజ్ ఓపెనింగ్స్ తీసుకొచ్చినా తర్వాత లాంగ్ రన్ లో నిలబెట్టాల్సింది మాత్రం మంచు విష్ణునే. అది తెలిసే తన వంతుగా ఆడియన్స్ లోకి ఎక్కువ తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నాడు.

# హీరో కూతురిని అయిన నన్ను కొన్ని సినిమాల నుండి తప్పించారు

టాలీవుడ్‌లో యాంగ్రీ యంగ్‌మెన్‌గా అశేష ప్రేక్షకాదరణ సంపాదించుకున్నారు రాజశేఖర్. ఒకప్పుడు ఆయనకి ఎంత క్రేజ్ ఉండేదో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. పోలీస్ పాత్రలకి కేరాఫ్ అడ్రెస్‌గా నిలిచారు. అల్లరి ప్రియుడిగా లవర్‌బాయ్ ఇమేజ్ ని, మా అన్నయ్యగా ఫ్యామిలీ స్టార్ ఇమేజ్ తెచ్చుకున్న రాజశేఖర్ ఇప్పటికీ అడపాదడపా సినిమాలు చేస్తూ ప్రేక్షకులని అలరిస్తున్నారు. తన సహ నటి జీవితను ప్రేమించి పెళ్లి చేసుకున్న రాజశేఖర్ కి శివాత్మిక, శివానీలు సంతానం. వారిద్దరు కూడా ఇండస్ట్రీకి వచ్చి హీరోయిన్స్‌గా అలరించారు. అయితే అనుకున్న స్థాయిలో వారికి అవకాశాలు దక్కలేదు.రాజశేఖర్, జీవితల కుమార్తెగా సినీ ఇండస్ట్రీకి వచ్చిన యువ నటి శివాత్మిక రాజశేఖర్ తాజాగా ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. సినీ పరిశ్రమలో టాలెంట్ కంటే సోషల్ మీడియా ఫాలోవర్స్ ఎక్కువగా చూసే పరిస్థితి ఉందని షాకింగ్ కామెంట్స్ చేసింది. టాలెంట్ కన్నా సోషల్ మీడియా ఫాలోవర్లకే ప్రాధాన్యత పెరిగిపోయిందని, దాంతో తను కొన్ని మంచి అవకాశాలు కోల్పోయానని వెల్లడించారు. నాకు ఇన్‌స్టాగ్రామ్‌లో ఫాలోవర్స్ తక్కువగా ఉన్నారనే కారణంతో కొన్ని సినిమా ఆఫర్లు కూడా చేజారిపోయాయి. నా స్థానంలో ఎక్కువ ఫాలోవర్లు ఉన్నవారిని తీసుకున్నారు అని శివాత్మిక చెప్పుకొచ్చింది. అయితే ఈ పరిస్థితి వలన ఫాలోవర్ల సంఖ్యను పెంచుకోవాలంటూ మేనేజర్లు, ఏజెంట్ల నుంచి నాపై ఒత్తిడి ఉండేదని తెలియజేసింది శివాత్మిక.నేను నటిని, కంటెంట్ క్రియేటర్‌ని కాదు కదా, నా నటనతో నన్ను గుర్తించాలి కాని సోషల్ మీడియాలోని అంకెల ఆధారంగా కాద కదా అంటూ తన ఆవేదనను వ్యక్తం చేసింది శివాత్మిక. తెలుగులో 'రంగమార్తాండ' తర్వాత శివాత్మిక ఎలాంటి ప్రాజెక్ట్ చేయలేదు. 2019లో వచ్చిన 'దొరసాని' చిత్రంతో తెలుగు తెరకు పరిచయమైన శివాత్మిక, తొలి సినిమాతోనే విమర్శకుల ప్రశంసలు అందుకున్నారు. ఆ సినిమాకుగాను సైమా ఉత్తమ నూతన నటి అవార్డు కూడా గెలుచుకున్నారు. ఆ తర్వాత 'పంచతంత్రం', 'రంగమార్తాండ' వంటి సినిమాలతో పాటు, తమిళంలో 'ఆనందం విలయదుం వీడు', 'నితమ్ ఒరు వానం' వంటి చిత్రాల్లోనూ నటించారు. గ్లామర్ పాత్రల కంటే నటనకు ఆస్కారమున్న పాత్రలనే ఎంచుకుంటూ తనదైన శైలిలో గుర్తింపు తెచ్చుకోవాలన్నదే ఆమె లక్ష్యం.



# నా బాడీ నా ఇష్టం..

## రేపు అది కూడా చేయించుకుంటానన్న శృతి హాసన్



కమల్ హాసన్ గారాల పట్టి శృతి హాసన్ ఎంత స్ట్రైట్ ఫార్వార్డ్ అనేది ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. తనకు సంబంధించిన ఏ విషయం అయిన నిర్మొహమాటంగా చెప్పేస్తుంది. మల్టీ టాలెంటెడ్ అయిన శృతి హాసన్ టీనేజ్‌లో ఉన్నప్పుడే సింగర్‌గా కెరీర్‌ను మొదలు పెట్టింది. ఆ తర్వాత స్వయంగా ఎన్నో ఆల్బమ్‌లను కూడా రూపొందించింది. ఈ క్రమంలోనే 'హే రామ్' అనే చిత్రంలో చిన్న పాత్రతో నటిగా ఎంట్రీ ఇచ్చిన ఈ ముద్దుగుమ్మ లక్ అనే హిందీ చిత్రంలో నిపించింది. ఇక, తెలుగులో వచ్చిన 'అనగనగా ఓ ధీరుడు'తో శృతి హీరోయిన్‌గా జర్నీని స్టార్ట్ చేసింది. అయితే పవన్ కళ్యాణ్ సరసన నటించిన గబ్బర్ సింగ్ చిత్రం శృతి హాసన్ ఫేట్‌ని మార్చేసింది అని చెప్పాలి.కుర్ర హీరోలతోనే కాకుండా సీనియర్ హీరోలతో కూడా శృతి హాసన్ సినిమాలు చేస్తుంది. ఆ మధ్య ప్రభాస్‌తో 'సలార్', బాలకృష్ణతో 'వీరసింహారెడ్డి', చిరంజీవితో 'వాల్తేరు వీరయ్య' మూవీలతో హ్యాట్రిక్ హిట్లు కొట్టింది. త్వరలో సలార్2తో సందడి చేయనుంది. అయితే కెరీర్ పరంగా శృతికి పెద్ద సమస్యలేమి లేవు కాని పర్సనల్ లైఫ్‌లోనే డిస్టబెన్స్ ఎక్కువ అవుతుంది. అప్పట్లో విదేశీ గాయకుడు మైకేల్ కోర్సలేతో డేటింగ్ చేసిన ఈ అమ్మడు అతడిని కమల్ హాసన్‌కు పరిచయం కూడా చేసింది.

దాంతో శృతి హాసన్, మైకేల్ కోర్సలే పెళ్లి చేసుకుంటారని అంతా అనుకోగా, కొద్ది రోజులకే వీళ్లు బ్రేకప్ చెప్పుకున్నారు.మైకేల్‌తో విడిపోయిన తర్వాత శృతి హాసన్.. డూడుల్ ఆర్టిస్టు అయిన శాంతను హజారికాతో ప్రేమాయణం కొనసాగించింది.అతడితో ఎంజాయ్ చేసిన ఫొటోలు అన్ని కూడా సోషల్ మీడియాలో షేర్ చేసేది. అతడితో రొమాంటిక్‌గా గడిపింది. కాని ఎందుకో ఏమో శాంతనుకు శృతి హాసన్ బ్రేకప్ చెప్పేసింది. అయితే తాజాగా శృతి హాసన్ ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర కామెంట్స్ చేసింది. టీనేజ్ లో ఉన్నప్పుడు నా ముక్కు నాకు నచ్చకపోవడంతో 'సర్జరీ' చేయించుకున్నాను అని తెలిపింది. ఇక ముఖం మరింత అందంగా కనిపించేందుకు పిల్లర్స్ కూడా వాడాను. కొంత మంది వీటిని బయటకి చెప్పుకోవడానికి ఇష్టపడరు. వాళ్ళ నిర్ణయాన్ని గౌరవిస్తాను కానీ నాలా ధైర్యంగా చెప్పే వాళ్ళని ఎందుకు తప్పుపడతారో అర్థం కాదు. అవసరమైతే ఫ్యూచరల్‌లో 'ఫేస్ లిఫ్ట్' కూడా చేయించుకుంటానేమో. అవి పూర్తిగా నా వ్యక్తి గత నిర్ణయాలు. ఇతరులకీ ఇబ్బంది లేనప్పుడు నా శరీరం విషయంలో నేను ఏ నిర్ణయమైన తీసుకుంటాను అని పేర్కొంది శృతి.

# విభిన్నమైన ప్రేమ కథ



మధురం' అనే లఘు చిత్రంతో మంచి పేరు సంపాదించిన ఫణీంద్ర నర్సెట్టి తర్వాత 'మను'తో దర్శకుడిగా పరిచయం అయ్యాడు. చాలా గ్యాప్ తీసుకుని ఇప్పుడు '8 వసంతాలు' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు ఫణీంద్ర. శుక్రవారం ఈ చిత్రం థియేటర్లలో విడుదలైంది.కథ: శుద్ధి అయోధ్య (అనంతిక) తన తండ్రి చనిపోయిన బాధలో ఉండగా, ఆ బాధ నుంచి బయటపడటం కోసం రచయిత్రిగా మారుతుంది. ఇండియాలో ఉన్న ఆస్తులు అమ్మడం కోసం తండ్రితో పాటు ఊటీ వచ్చిన వరుణ్ (హను రెడ్డి) శుద్ధితో ప్రేమలో పడతాడు. చివరికి శుద్ధి కూడా అతన్ని ఇష్టపడుతుంది. అప్పటి వరకు తన ప్రపంచంలో తాను బతుకుతున్న శుద్ధిని ప్రేమలోకి దింపుతాడు. చివరకు వరుణ్ తన స్వార్థాన్ని చూసుకుని శుద్ధిని నడి రోడ్డున వదిలేసి వెళ్తాడు. స్వాభిమానం, ఆత్మ గౌరవం ఉన్న శుద్ధి ఏం చేస్తుంది? శుద్ధి జీవితంలో సంజయ్ (రవి దుగ్గిరాల) పాత్ర ఏంటి ? అయితే సంజయ్ మీద ఉన్నప్రేమను బయటపెట్టకుండా, శుద్ధి మరో యువకుడితో పెళ్లికి ఎందుకు సిద్ధమవుతుంది ?, ఇంతకీ సంజయ్, శుద్ధి ఒకటయ్యారా ? లేదా ? అనేది మిగిలిన కథ. కథనం, విశ్లేషణ: 8 వసంతాలు అంటూ సాగిన ఈ సిని మా ఫీల్‌గుడ్ లైఫ్ జర్నీలో డైలాగ్స్, కొన్ని ప్రేమ సన్నివేశాలు, అలాగే పాత్రల ఎమోషన్స్ చాలా బాగున్నాయి. ప్రాణంగా ప్రేమించిన వ్యక్తి దూరం అయితే.. ఆ ప్రేమిస్తున్న వ్యక్తి మానసిక పరిస్థితి ఎలా ఉంటుంది? తన ప్రేమతో తన ప్రేయసి ప్రేమను దక్కించుకోవడానికి సంజయ్ పాత్ర చేసిన ప్రయత్నాలు ఏమిటి.. ఈ మధ్యలో ప్రేమికుల మధ్య ఎమోషన్స్, కొన్ని ఫీల్‌గుడ్ సీన్స్, డైలాగ్స్.. ఇవ్వన్నీ ఈ సినిమాకి ప్లస్ అయ్యాయి. హీరోయిన్‌గా నటించిన అనంతిక సనీల్‌కుమార్ నటన సినిమాకి ప్లస్ అయింది. ప్రధానంగా సెకండ్ హాఫ్‌లో ఆమె నటించిన విధానం అద్భుతంగా ఉంది. హను రెడ్డి తన పాత్రకి పూర్తి న్యాయం చేశారు.



# రావిపూడి స్పీడుని పాఠంగా చదవాల్సిందే

మెగా 157ని దర్శకుడు అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్న తీరు చూసి ఇండస్ట్రీ వర్గాలు ఆశ్చర్యపోతున్నాయి. ఇప్పటికే రెండు షెడ్యూల్స్ పూర్తి చేసి మూడో దానికి రంగం సిద్ధం చేస్తున్న ఈ మెట్రో స్పీడ్ డైరెక్టర్ అనుకున్న దానికన్నా చాలా ముందుగా గుమ్మడికాయ కొట్టేలా ఉన్నాడు. ఇటీవలే చిరంజీవి, నయనతార, క్యాథరిన్ త్రెస్సా, బుల్లిరాజు తదితరుల మీద కొన్ని ముఖ్యమైన సన్నివేశాలు పూర్తి చేసిన రావిపూడి అసలైన భాగం కోసం రంగం సిద్ధం చేస్తున్నాడు. చిరు, వెంకటేష్ కాంబోలో వచ్చే సీన్లు, ఎపిసోడ్లకు వచ్చే నెల నుంచి శ్రీకారం చుట్టబోతున్నట్టు తెలిసింది. డేట్లు ఫైనలయ్యాయి కానీ బయటికి రాలేదు.అతను తీసేవి కామెడీ కమర్షియల్ ఎంటర్ టైనర్లే కావొచ్చు. కానీ క్వాలిటీ తగ్గకుండా, వేగం మిస్ కాకుండా మైంటైన్ చేస్తున్న స్థిరత్వం ఖచ్చితంగా ఒక పాఠం లాంటిది. ప్యాన్ ఇండియా ట్రాప్ లో పడి సంవత్సరాల తరబడి విలువైన కాలాన్ని వృథా చేస్తున్న కొత్త దర్శకులు తన నుంచి నేర్చుకోవాల్సింది చాలా ఉంది. 2023లో ఒక చిన్న సినిమాతో తొంభై కోట్ల గ్రాసర్ ఖాతాలో వేసుకున్న డెబ్యూ డైరెక్టర్ ఇప్పటిదాకా ఇంకో మూవీ మొదలుపెట్టలేదు. హిందీ రీమేక్ అంటూ టైం వేస్ట్ చేసుకున్నాడు. అంతకు ముందు కరోనా టైంలో జాతీయ అవార్డు సాధించిన కల్ట్ మూవీ తీసిన ఇంకో కుర్ర దర్శకుడు పద్దెనిమిది నెలల తర్వాత మెగా ఫోన్ పట్టుకున్నాడు. ఇంత గ్యాప్ లో చాలా సినిమాల్లో నటుడిగా కనిపించాడు తప్ప డైరెక్టర్ గా ఎలాంటి దూకుడు చూపించలేదు. మొన్నటి ఏడాది ఎమోషనల్ మూవీతో సూపర్ హిట్ కొట్టిన మరో సెన్సిటివ్ దర్శకుడు వేరే టయర్ 1 స్టార్ కోసం రెండేళ్లు ఎదురు చూసి తిరిగి తన డెబ్యూ హీరో దగ్గరికే చేరుకున్నాడు. ఇలా చెప్పుకుంటూ పోతే ఈ లిస్టుకు అంతం ఉండదు. అందుకే అనిల్ రావిపూడి టాలీవుడ్ లీగ్ లో చాలా స్పెషల్ గా నిలుస్తున్నాడు.

# ప్రపంచ పారా అథ్లెటిక్స్ బ్రాండ్ అంబాసిడర్‌గా కంగన రనౌత్



ప్రముఖ నటి, లోక్‌సభ సభ్యురాలు కంగనా రనౌత్ 2025లో న్యూఢిల్లీలో జరగనున్న ప్రపంచ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమితులయ్యారు. ఈ విషయాన్ని పారాలంపిక్ కమిటీ ఆఫ్ ఇండియా అధికారికంగా ప్రకటించింది. సెప్టెంబర్ 26 నుంచి అక్టోబర్ 5 వరకు జరగనున్న ఈ ఛాంపియన్‌షిప్ పోటిలలో వందకు పైగా దేశాల నుంచి పారా అథ్లెట్లు హాజరుకానున్నారు.ఈ ఎంపికపై కంగనా స్పందిస్తూ.. ఈ అవకాశం లభించినందుకు తాను ఎంతో గౌరవంగా భావిస్తున్నానని, పారా అథ్లెట్ల అద్భుత విజయాల గురించి ప్రజల్లో అవగాహన పెంచడానికి కృషి చేస్తానని కంగనా రనౌత్ తెలిపారు. పారా స్పోర్ట్ అనేది కేవలం పోటీ మాత్రమే కాదని, అది ధైర్యం మరియు సంకల్పానికి ప్రతీక అని ఆమె అన్నారు.

## ఇందిరా మహిళా శక్తి భవనం

# గడువులోగా పూర్తి చేయాలి

**:కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం ఆకస్మిక తనిఖీ**



సిరిసిల్ల( ప్రశ్న న్యూస్) ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని మెడికల్ కళాశాల సమీపంలో రూ. 5 కోట్ల నిధులతో ఎకరం స్థలంలో నిర్మిస్తున్న భవన నిర్మాణ పనులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ పనులను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు.ఇందిరా మహిళాశక్తి భవన నిర్మాణ పనులను ఈ ఏడాది నవంబర్ లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భవనం అందుబాటులోకి వస్తే మహిళా సంఘాల సభ్యులకు మీటింగులు, శిక్షణ వివిధ ప్రభుత్వ అవసరాలకు ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు.

### ప్రశ్నలు అడిగి.. సమాధానాలు రాబట్టి

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా వంట గది, స్టోర్ రూమ్ ను పరిశీలించారు. ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. అనంతరం తరగతి గదుల్లో పాఠ్యాంశాలు బోధిస్తున్న తీరును పరిశీలించారు. విద్యార్థులకు మ్యాథ్స్ పాఠ్యాంశాలుబోధించి.. ప్రశ్నలు వేసి.. సమాధానాలు రాబట్టారు. ప్రతి పాఠ్యాంశాన్ని శ్రద్ధగా చదవాలని, అనుమానాలు నివృత్తి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో విద్యాలయం ఎస్ఓ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయం ముందు

# ఘోర రోడ్డు ప్రమాదం

**ఇద్దరికి తీవ్ర గాయాలు, ఒకరి పరిస్థితి విషమం**



ఎల్లారెడ్డిపేట( ప్రశ్న న్యూస్) తహశీల్దార్ కార్యాలయం ముందు కరీంనగర్, కామారెడ్డి ప్రధాన రహదారిపై రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో మండల కేంద్రానికి చెందిన వీఆర్ఏ బాధ రాములు, రాజన్నపేట గ్రామానికి చెందిన తిమోతి అనే ఇద్దరికీ తీవ్ర గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు, ఎస్ఐ రమాకాంత్, స్థానికులతో కలిసి 108 అంబులెన్స్ లో గాయపడిన ఇద్దరినీ మండల కేంద్రంలోని ఆసుపత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడ్డ వ్యక్తిని వైద్యుల సూచనల మేరకు మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాదులోని కిమ్స్ ఆస్పత్రికి కుటుంబ సభ్యులు తరలించారు. అజాగ్రత్తగా వాహనం నడిపి వ్యక్తి తీవ్రంగా గాయపడడానికి కారణమైన వాహనదారుడు తిమోతి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# లివర్ మార్పిడి చికిత్స కోసం బాధిత కుటుంబానికి మానవతా సహాయం

**- మై వేములవాడ ట్రస్టు ఆధ్వర్యంలో రూ.10 వేల చెక్కు అందజేత**




వేములవాడ,(ప్రశ్న న్యూస్) జీవితం కోసం పోరాడుతున్న ఓ చిన్నారి కుటుంబానికి మానవతా మద్దతు లభించింది.రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చెందిన గూడూరి శేఖర్ అనే నిరుపేద వ్యక్తి కుమారుడు మనీష్ (వయస్సు 3 సంవత్సరాలు) లివర్ కామెర్లు సమస్యతో బాధపడుతున్నాడు. హైదరాబాద్ లోని అంకురా హాస్పిటల్ డాక్టర్ల సూచన ప్రకారం, మనీష్కు లివర్ మార్పిడి అవసరమని, దీని కోసం దాదాపు రూ.25 లక్షల వరకు ఖర్చు అవుతుందని తేలింది.దిక్కుతోచని పరిస్థితిలో ఉన్న శేఖర్కు అతని స్నేహితులు సుమారు రూ.2 లక్షల వరకు ఆర్థిక సహాయం అందించగా, మిగతా ఖర్చు కోసం ప్రజలకు "మీకు తోచిన సాయం చేయండి" అంటూ సోషల్ మీడియాలో కోరారు. ఈ సందేశానికి స్పందించిన "మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు" సభ్యులు, ఇతర వాట్సాప్ గ్రూపుల సహకారంతో రూ.7431 సేకరించగా, ట్రస్టు నుండి మరికొంత జతచేసి మొత్తం రూ.10 వేలు విలువగల చెక్కును మనీష్ తాతయ్య రాఘవులుకు శనివారం సిరిసిల్లలోని వారి నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు మధు మహేష్ మాట్లాడుతూ, "ఓ చిన్నారి ప్రాణాలను కాపాడేందుకు అందరూ ముందుకు రావాలని" పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు వొడ్యాల వేణు, గజ్జెల శ్రీనివాస్, పొలాస రాజేందర్, గొండ ప్రసాద్, పసుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.ఈ నేపథ్యంలో బాధిత చిన్నారి కుటుంబ సభ్యులు మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# యోగా ను దినచర్య లో భాగస్వామ్యం చేయాలి

**- బోయినిపల్లి మండల వైద్యాధికారి : డాక్టర్ కార్తీక్**

**- యోగా సాధనతో మానసిక, శారీరక శ్రేయస్సు**

**- యోగా శిక్షకులు: శ్రీపతి కృష్ణహరి, బొడిగె అఖిల**

**- బోయినపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు**



బోయినిపల్లి ,(ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక యోగా శిబిరం నిర్వహించగా, గ్రామస్తులు, ఆరోగ్య సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా యోగా శిక్షకులు శ్రీపతి కృష్ణహరి, బొడిగె అఖిల లు మాట్లాడుతూ ు యోగా ద్వారా శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుందని, మానసిక ఒత్తిడి తగ్గుతుందని, అలాగే ధ్యానం ద్వారా ఆధ్యాత్మిక వికాసం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అనంతరం బోయినిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కార్తీక్ మాట్లాడుతూ "ప్రతి ఒక్కరూ రోజూ కనీసం 30 నిమిషాలు యోగా చేయడం ద్వారా అనేక ఆరోగ్య సమస్యలను దూరం చేసుకోవచ్చు. శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక శాంతి కోసం యోగా అనేది ఎంతో అవసరం," అని,యోగాను నిత్య జీవితంలో దినచర్యలో భాగస్వామ్యం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ ఫార్మసిస్టు శ్రీనివాస్,యునాని ఎఫ్.ఎన్.ఓ. అఖిల, హెల్త్ సూపర్వైజర్ హేమలత, ఫార్మసిస్ట్ రాజ్ కుమార్, ల్యాబ్ టెక్నీషియన్ అజీజ్, ప్రశాంత్, స్టాఫ్ నర్స్ మహేశ్వరి,ఏ.ఎన్. ఎం. ఉషాదేవి, ఆశా కార్యకర్తలు శాంత, లతలతో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో ఆరోగ్యపరమైన అవగాహన పెంపొందించాలన్నదే లక్ష్యంగా నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.

# శ్రీచైతన్య పాఠశాలలో యోగా దినోత్సవ వేడుకలు





తుక్కుగూడ(ప్రశ్న న్యూస్) అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని తుక్కుగూడ లో గల శ్రీచైతన్య పాఠశాలలో యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ ఇంటర్నేషనల్ యోగ డే కి ప్రముఖ యోగా గురువు సత్తయ్య ముఖ్య అతిథిగా విచ్చేశారు. వారు విద్యార్థులకి యోగా యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడమే కాకుండా విద్యార్థులు అందరిచేత యోగా చేయించి ఆ యోగాసనాలను ప్రతిరోజు క్రమం తప్పకుండా పాటించాలని సూచించారు. పాఠశాల ప్రిన్సిపల్ ప్రకాష్ నాథ్ మాట్లాడుతూ యోగా చేయడం వల్ల మనకు ఇమ్యూనిటీ పవర్ పెరుగుతుందని ఎలాంటి హృదయ సంబంధ వ్యాధులు శ్వాసకోశ వ్యాధులు రావని కాబట్టి అందరూ యోగా చేసి ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జోన్ ఏజీఎం ఖాసిం అలీ పాఠశాల డీన్ వెంకటయ్య, కోఆర్డినేటర్ రమేష్, తులసి, రమ్య, కల్పన, నాగవేణి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. శ్రీచైతన్య విద్య సంస్థల యజమాన్యమైనటువంటి మల్లెంపాటి శ్రీధర్, శ్రీవిద్య పిల్లలతో మాట్లాడుతూ యోగా యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు.

## ఆనంద్ విద్యానికేతన్ హై స్కూల్లో ఘనంగా

# అంతర్జాతీయ యోగా దినోత్సవం

**- మాదకద్రవ్యాల నివారణకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేక కృషి చేయాలి**

**- బోయినిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ : రాజ్ కుమార్**

బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్) అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం బోయినిపల్లి మండల కేంద్రంలోని ఆనంద్ విద్యానికేతన్ హైస్కూల్లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. శారీరక, మానసిక,భావోద్వేగ శ్రేయస్సును సాధించడంలో యోగా యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు యోగా ప్రదర్శనలు నిర్వహించి, దాని ద్వారా కలిగే లాభాలను వివరించారు. యోగా అనేది ఆరోగ్యకరమైన జీవనశైలికి మార్గదర్శకమని తెలిపారు. అంతేకాక, యాంటీ-డ్రగ్స్ అవేర్నెస్ వీక్లో భాగంగా, విద్యార్థుల్లో మాదకద్రవ్యాలపై అవగాహన పెంచే కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. విద్యార్థులకు మత్తు పదార్థాల వినియోగం వల్ల శరీరంపై, మనసుపై, కుటుంబాలపై,సమాజంపై పడే దుష్ప్రభావాలను తెలియజేశారు. ఈ సందర్భంగా





మాదకద్రవ్యాల వ్యతిరేకంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా బోయినిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్ మాట్లాడుతూ – "యువత మాదకద్రవ్యాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోకూడదు. చిన్న వయస్సులోనే సరైన అవగాహన కలిగితేనే ఈ ముప్పును నివారించవచ్చు. ప్రతి ఒక్క విద్యార్థి తన జీవితాన్ని విలువైనదిగా భావించి, మత్తు పదార్థాల నుండి దూరంగా ఉండాలి. ఈ పోరాటంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పోలీస్ శాఖ అందరూ సమష్టిగా పనిచేయాలి," అని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా యాంటీ డ్రగ్ అవేర్నెస్ పోస్టర్ను ఆవిష్కరించారు. మత్తు పదార్థాల రహిత సమాజ నిర్మాణం పట్ల విద్యార్థులు తమ నిబద్ధతను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, స్థానిక పోలీస్ అధికారులు, ఉపాధ్యాయ సిబ్బంది సంయుక్తంగా విజయవంతంగా నిర్వహించారు.

# యోగాను విశ్వవ్యాప్తం చేసిన భారత్

**- బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా యోగా దినోత్సవం**

**- భాజపా మండలాధ్యక్షులు : ఎడపల్లి పర్శరాములు**

**- శ్రీ రామాలయం ప్రాంగణంలో జరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమం**





బోయినిపల్లి, (ప్రశ్న న్యూస్) భారతీయ జనతా పార్టీ బోయినిపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం మండల కేంద్రంలోని శ్రీ రామాలయం ఆలయ ప్రాంగణంలో జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు ఎడపల్లి పర్శరాములు మాట్లాడుతూ, "భారతదేశం యోగాను ప్రపంచానికి ఆధ్యాత్మిక వారసత్వంగా అందించింది. యోగ మన శరీరాన్ని, మనసును సమన్వయం చేస్తుంది. ఇది శారీరక దృఢత్వం, మానసిక శాంతి, ఆత్మ శుద్ధికి దోహదపడుతుంది. అనేక రుగ్మతల నివారణకు యోగ మార్గదర్శకంగా నిలుస్తోంది," అని తెలిపారు.ప్రధాని నరేంద్ర మోదీ విశ్వవ్యాప్తంగా యోగా ప్రాచుర్యానికి కృషి చేశారని, ఈ రోజు 190 పైగా దేశాలు యోగాను అవలంబిస్తున్నాయని ఆయన గుర్తు చేశారు. చైనా, అమెరికా, జపాన్ వంటి దేశాల్లో పాఠశాల స్థాయిలో యోగాను ప్రవేశపెట్టడం గర్వకారణమని పేర్కొన్నారు. "వన్ ఎర్త్ %-% వన్ హెల్త్" సూత్రంతో ప్రపంచ ఆరోగ్యం కోసం భారతదేశం చేస్తున్న కృషిని ఆయన స్మరించారు. ఈ కార్యక్రమంలో యోగా శిక్షకులు శ్రీపతి కృష్ణ హరి ఆధ్వర్యంలో యోగా ప్రదర్శనలు నిర్వహించగా,భాజపా జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నరసింహాచారి, మాజీ మండల అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి,నాయకులు జువ్వెంతుల శ్రీనివాస్ రెడ్డి, మిర్యాల శరత్ చంద్రారెడ్డి, రాజూరి కిరణ్, మెరుపుల గంగాధర్ గౌడ్, గొట్ల అయిలయ్య, సావన్ పెల్లి అనిల్, ఖ్యాణం అనిల్, చిలుమల రమేష్ శేఖర్ తదితర నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# మత్తు మందులకు బానిస అవుతున్న బాల్యం

- మత్తు పదార్థాల విచ్చల విడి వినియోగం
- అధిక సంఖ్యలో యువత మాదకద్రవ్యాలకు బానిసలు
- మత్తు కోసం కొత్తదారులు వెతుకుతున్న బాలలు

**(దుర్గం విజయ్ బాబు - ప్రశ్న న్యూస్ బ్యూరో)**

భారతదేశంలో మత్తు పదార్థాల మాయలో పడి బాల్యం నిర్వీర్యం అవుతుంది. మత్తు పదార్థాల విచ్చలవిడి రవాణా తీవ్ర ఆందోళన కలిగిస్తుంది. తరచూ పెద్ద మొత్తంలో మత్తు పదార్థాలు పట్టుబడుతున్నాయి. ఈ ఏడాది లో 9000 కోట్ల విలువైన లక్ష కిలోల మాదకద్రవ్యాలను తగలబెడతామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రకటించారు. గత ఏడాది ఇండియాలో పోలీస్ శాఖ నార్కోటిక్స్ నియంత్రణ బ్యూరో (ఎన్ సీ బీ) కలిసి రూ.16,914 కోట్ల విలువైన మాదకద్రవ్యాలను పట్టుకున్నారు. భారత దేశంలో ఇదో రికార్డ్ అని కేంద్ర మంత్రి అమిత్ షా ఇటీవల ప్రకటించారు. 2004-2014 మధ్యకాలంలో దేశీయంగా 3,63 లక్షల కిలోల మత్తు మందులను పట్టుకోగా, 2014-2024 మధ్య 24 లక్షల కిలోలకు పెరిగిందని ఆయన వెల్లడించారు. 2023 రూ. 2,381 కోట్ల విలువైన 1,40 లక్షల కిలోల మాదకద్రవ్యాలను కాల్చివేశారు. వాటిలో హైదరాబాద్ ఎన్సీబీ యూనిట్ పట్టుకున్నవి 6,590 కిలోలు.2014-24 మధ్యకాలంలో పట్టుబడిన మాదకద్రవ్యాల్లో మొత్తం రూ.54,851 కోట విలువైన వాటిని దహనం చేశారు. అయితే, అధికారులు ఒక కిలో మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకుంటే, వారికి తెలియకుండా చేతులు మారినవి 10 కిలోలు ఉంటాయన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి. భారతదేశ అని 2047 సంవత్సరం వరకు మత్తు పదార్థ రహితంగా మార్చడానికి అంతా సమిష్టిగా కృషి చేయాలని హోం మంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు. డార్క్ వెబ్, ఆన్ లైన్ విపణులు, క్రిప్టో కరెన్సీ, గూండ్ల ద్వారా మాదకద్రవ్య రవాణా పెరిగిపోతుంది. గతంలో పొరుగు దేశాల నుంచి నల్లమందు, హెరాయిన్ వంటివి భారత్ కు వచ్చి ఇక్కడి నుంచి ఆస్ట్రేలియా, ఆఫ్రికాలకు రవాణా అయ్యేవి. ఇప్పుడు అలా వచ్చిన వాటిలో 60% విదేశాలకు వెళుతుంటే, 40% ఇక్కడే వినియోగం అవుతున్నాయి.

### బాలల్లోను మత్తుమందు వినియోగం

దేశీయంగా పెద్ద సంఖ్యలో యువత మాదకద్రవ్యాలకు బానిస అవుతున్నట్లు పరిశీలనలు చెబుతున్నాయి. బాలల్లోను మత్తుమందుల వినియోగం పెరిగిపోతుంది. పంజాబ్ లోని 66 లక్షల మాదకద్రవ్య వినియోగదారులు 6.97 లక్షల మంది 10-



17 ఇళ్ళ వయో వర్గంలోనూ వారేనని పరిశోధనలు చెబుతున్నాయి. యువతరం మత్తులో జోగుతుంటే ఏ దేశం అభివృద్ధి చెందలేదు. మన యువతను మత్తు నుంచి కాపాడుకోవాలంటే సముద్ర తీరాల్లో, సరిహద్దుల్లో నిఘాను పెంచాలి. కొరియర్ సర్వీస్లపై కన్నేసి ఉంచాలి మన ఫార్మా వసతులను ఉపయోగించుకొని సింథటిక్ మత్తు మందులను తయారు చేసే నేరగాలపై ఉక్కు పాదం మోపాలి. మాదకద్రవ్యాల వల్ల కలిగే ముప్పు పై ప్రజలకు అవగాహన కల్పించడం తప్పనిసరి. మత్తుకు బానిసలు అయిన వారి కోసం పునరావాస కేంద్రాలను సైతం విరివిగా నెలకొల్పాలి. దేశ అభివృద్ధిని కొంగదీస్తున్న మాదక రక్కసి పై కేంద్రం రాష్ట్రాలు కలిసికట్టుగా పోరాడాలి అంతర్జాతీయ మాదకద్రవ్య రవాణా కూడలిగా మారిన భారత్, ఇతర దేశాల నిఘా సంస్థలతో కలిసి మత్తుమందులపై పూర్ణం ముమ్మరం చేయాలి.

### మత్తు కోసం కొత్తదారులు వెతుకుతున్న బాలలు

మత్తు మందులకు అలవాటు పడిన బాలలు అవి దొరకకపోయేసరికి కొత్త కొత్త మత్తు మందులను వెలుగులోకి తెస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో బాలలు గంజాయి, మత్తు మందులు దొరకపోయేసరికి టైర్లు పంచర్ అయినప్పుడు వినియోగించే పదార్థాలను, వైట్నర్ లాంటివి వినియోగిస్తూ మత్తును ఆస్వాదిస్తున్నారు. మత్తుకు




అలవాటు పడిన బాలలను గుర్తించి వారికి కౌన్సిలింగ్ ఇప్పించినట్లయితే మిగతా బాలలు మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా కాపాడిన వారిని అవుతాం.

### యువత డ్రగ్స్ కు బానిస కావొద్దు: సీఐ

యువత డ్రగ్స్ కు బానిస కావొద్దు అని సీఐ శ్రీనివాస్ గౌడ్ సూచించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని హైస్కూల్లో ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ యువత డ్రగ్స్ బారిన పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. పంజాబ్ లాంటి రాష్ట్రాలు అధికంగా డ్రగ్స్ కు బానిస అయిన వారు ఉన్నారని చాలామంది యువత తన భవిష్యత్తును అంధకారంలోకి నెట్టుకున్నారని తెలియజేశారు. అందరి సమిష్టి కృషితో మత్తు పదార్థాల వినియోగాన్ని రూపుమాపాలని అన్నారు. ఎవరైనా డ్రగ్స్ అమ్మిన కొన్న పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. తల్లిదండ్రులు పిల్లలను ఓ కంట కనిపెట్టాలన్నారు. విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రమాకాంత్, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల కోసం మీడియా పాయింట్ ఏర్పాటు చేయాలి



**నిజామాబాద్(ప్రశ్న న్యూస్)** కలెక్టరేట్ ప్రాంగణంలో జర్నలిస్టుల కోసం మీడియా పాయింట్ ఏర్పాటు చేయాలని తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు డి.ఎల్.యన్. చారి జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డికి శనివారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా డి.ఎల్.యన్. చారి మాట్లాడుతూజిల్లాలో పనిచేస్తున్న పత్రికా విలేకరులందరికీ సౌకర్యవంతమైన వాతావరణం కల్పించేందుకు కలెక్టరేట్ ప్రాంగణంలో మీడియా పాయింట్ ఏర్పాటు చేయడం అత్యవసరంగా ఉందని అన్నారు. జిల్లా స్థాయిలో జరుగుతున్న సమావేశాలు, ప్రభుత్వ కార్యక్రమాలను కవరేజీ చేయడం కోసం కలెక్టరేట్‌ను పలుమార్లు జర్నలిస్టులు సందర్శించాల్సి వస్తోందని, అలాంటి సందర్భాలలో ఒక ప్రత్యేకమైన మీడియా పాయింట్ అందుబాటులో ఉంటే విలేకరులకు అత్యంత ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.ఫీల్డ్‌లో నిస్వార్థంగా సేవలు అందిస్తున్న అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు,హెల్త్ కార్డులు అందజేయాలని,అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియలో జరుగుతున్న అవకతవకలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.

## జీహెచ్ఎంసీలో 27 మంది అధికారుల బదిలీలు

- జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ విభాగంలో భారీగా బదిలీలు
- వీరిలో 13 మంది ఏసీపీలు, 14 మంది సెక్షన్ ఆఫీసర్లు
- పారదర్శకత పెంచడం, అవినీతి ఆరోపణల నేపథ్యంలో చర్యలు




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ విభాగంలో కమిషనర్ ఆర్వీ కర్ణన్ భారీ ప్రక్షాళనకు శ్రీకారం చుట్టారు. అవినీతి ఆరోపణలు వెల్లువెత్తడం, కొందరు అధికారులు ఏసీబీకి చిక్కడం వంటి పరిణామాల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. మొత్తం 27 మంది అధికారులను బదిలీ చేస్తూ ఈరోజు ఆయన ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మార్పుల్లో భాగంగా 13 మంది అసిస్టెంట్ సిటీ ప్లానర్లు (ఏసీపీ), 14 మంది సెక్షన్ ఆఫీసర్లను (ఎస్ఓ) బదిలీ చేశారు. కొన్ని ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడంతో పాటు, పనితీరు ఆధారంగా కొందరికి పదోన్నతులు కూడా కల్పించారు. మెహిదీపట్నం ఏసీపీగా ఉన్న కృష్ణమూర్తిని ఉప్పల్‌కు, కార్వాన్ ఏసీపీ పావనిని సికింద్రాబాద్‌కు బదిలీ చేశారు. చాంద్రాయణట్ట సెక్షన్ ఆఫీసర్‌గా ఉన్న సుధాకర్‌కు ఏసీపీగా పదోన్నతి కల్పించి అక్కడే నియమించారు. టౌన్ ప్లానింగ్ విభాగంపై ప్రజావాణిలో అధికంగా ఫిర్యాదులు వస్తున్నాయని, ఈ బదిలీలతో పారదర్శకత పెరిగి, ప్రజల సమస్యలు త్వరగా పరిష్కారమవుతాయని అధికారులు భావిస్తున్నారు. కమిషనర్ ఆర్వీ కర్ణన్ స్వయంగా బదిలీ ఉత్తర్వులను అధికారులకు అందజేశారు.

# రేషన్ కార్డు కోసం లంచం

**- ఏసీబీ వలలో తహశీల్దార్ ఆఫీస్ కంప్యూటర్ ఆపరేటర్**

**కొత్తగూడెం (ప్రశ్న న్యూస్)** ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిని నిరోధించేందుకు అధికారులు ఎన్ని చర్యలు చేపట్టినా, కొందరు ఉద్యోగుల తీరు మాత్రం మారడం లేదు. తాజాగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఒక ప్రభుత్వ ఉద్యోగి లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు పట్టుబడ్డాడు. వివరాల్లోకి వెళితే, బూర్గంపహాడ్ మండల తహశీల్దార్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న చిట్టెంశెట్టి నవక్రాంత్, ఒక వ్యక్తి బంధువుకు సంబంధించిన రేషన్ కార్డు దరఖాస్తును ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేసి, కొత్త కార్డు జారీ కోసం ఉన్నతాధికారులకు పంపించేందుకు సహాయం చేస్తానని నమ్మబలికాడు. ఈ పని చేసిపెట్టడానికి రూ.2,500 లంచం డిమాండ్ చేశాడు. బాధితుడు ఈ విషయాన్ని తెలంగాణ ఏసీబీ అధికారుల దృష్టికి తీసుకువెళ్ళాడు. వారి సూచన మేరకు, శనివారం నవక్రాంత్‌కు రూ. 2,500 ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నిందితుడు నవక్రాంత్ తరచూ రేషన్ కార్డు దరఖాస్తుదారుల నుంచి డిజిటల్ చెల్లింపుల రూపంలో కూడా లంచాలు స్వీకరిస్తున్నట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైందని ఏసీబీ అధికారులు తెలిపారు.

ఈ సందర్భంగా ఏసీబీ అధికారులు ప్రజలకు కీలక సూచనలు చేశారు. ఏ ప్రభుత్వ ఉద్యోగి అయినా లంచం డిమాండ్ చేస్తే, తక్షణమే తెలంగాణ అవినీతి నిరోధక శాఖ వారి టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని కోరారు. అలాగే, వాట్సాప్ (9440446106), ఫేస్‌బుక్, ఎక్స్, అధికారిక వెబ్‌సైట్ ద్వారా కూడా సంప్రదించవచ్చని తెలిపారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఏసీబీ అధికారులు హామీ ఇచ్చారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.



# పోలీసుల పనితీరు తెలుసుకునేందుకు సరికొత్త విధానం

**- క్యూఆర్ కోడ్ ప్రవేశపెట్టామన్న డీజీపీ**

- ప్రజల కోసం పనిచేసే పోలీసులకు ఎప్పుడూ ఆదరణ ఉంటుందన్న డీజీపీ జితేందర్
- రాష్ట్రవ్యాప్తంగా ఎస్‌హెచ్‌ఓలకు కొనసాగుతున్న ప్రత్యేక శిక్షణ
- ఇప్పటికే 80 శాతం ఇన్‌స్పెక్టర్లకు శిక్షణ పూర్తి
- పది పోలీస్ స్టేషన్ల పనితీరుపై ప్రజల పూర్తి సంతృప్తి
- -అన్ని స్టేషన్లు ప్రజాదరణ పొందాలని డీజీపీ ఆకాంక్ష
- సిద్దిపేట, ములుగు సహా ఐదు జిల్లాల్లో ఎస్‌హెచ్‌ఓలకు శిక్షణ పూర్తి

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో పోలీసుల పనితీరును ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు క్యూఆర్ కోడ్ విధానాన్ని ప్రవేశపెట్టామని, దీని ద్వారా ప్రజల నుంచి నేరుగా అభిప్రాయాలు సేకరిస్తున్నామని డీజీపీ జితేందర్ తెలిపారు. ఈ విధానం ద్వారా ఇప్పటివరకు సుమారు పది పోలీస్ స్టేషన్ల పనితీరుపై ప్రజలు వందశాతం సంతృప్తి వ్యక్తం చేశారని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని అన్ని పోలీస్ స్టేషన్లు ఇదే విధంగా ప్రజల ఆదరాభిమానాలను చూరగొనాలని, ప్రజా స్నేహపూర్వక వాతావరణాన్ని నెలకొల్పాలని డీజీపీ ఆకాంక్షించారు. పోలీసు వ్యవస్థపై ప్రజలకున్న నమ్మకాన్ని మరింత పెంపొందించేలా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన దిశానిర్దేశం చేశారు. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమించే పోలీసు అధికారులను ప్రజలు ఎల్లప్పుడూ ఆదరిస్తారని ఆయన అన్నారు.రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఇన్‌స్పెక్టర్లతో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై పనిచేయాల్సిన ఆవశ్యకతను నొక్కిచెప్పారు. కొంతకాలంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న స్టేషన్ హౌస్ ఆఫీసర్లకు (ఎస్‌హెచ్‌ఓలు) వివిధ కీలక అంశాలపై డీజీపీ జితేందర్ ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ శిక్షణలో డీజీపీతో పాటు ఇతర సీనియర్ అధికారులు కూడా పాల్గొని, ఎస్‌హెచ్‌ఓలకు పలు విషయాలపై అవగాహన కల్పిస్తున్నారు. ఇప్పటివరకు సుమారు 80 శాతం మంది ఇన్‌స్పెక్టర్లకు ఈ శిక్షణను విజయవంతంగా పూర్తి చేశామని డీజీపీ తెలియజేశారు. సిద్దిపేట, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, నారాయణపేట, సూర్యాపేట జిల్లాల్లోని స్టేషన్




హౌస్ ఆఫీసర్లందరికీ శిక్షణ పూర్తయినట్లు వెల్లడించారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్లు తమ పరిధిలోని ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరిస్తూ, బాధితులకు అండగా నిలవాలని డీజీపీ జితేందర్ సూచించారు.

## గిరిజన మహిళపై దాడి

- తీవ్రంగా స్పందించిన కేటీఆర్
- బూర్గంపాడులో గిరిజన మహిళపై దాడిని ఖండించిన కేటీఆర్
- ఇది ముఖ్యమంత్రి పాలన తీరుకు నిదర్శనమని విమర్శ
- ఇలాంటి సీఎం ఉంటే రాజ్యాంగం ఎలా అమలవుతుందని ప్రశ్న




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని బూర్గంపాడు మండలంలో గిరిజన మహిళపై జరిగిన దాడి అత్యంత అమానుషమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ దురదృష్టకర సంఘటన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనా విధానానికి, పరిపాలన తీరుకు అద్దం పడుతోందని ఆయన విమర్శించారు. ఈ ఘటనపై స్పందించిన కేటీఆర్, రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. "ఇటువంటి వ్యక్తి ముఖ్యమంత్రిగా కొనసాగితే రాష్ట్రంలో రాజ్యాంగం, చట్టబద్ధమైన పాలన ఎలా అమలవుతుంది?" అని సూటిగా ప్రశ్నించారు.

రాష్ట్రంలో మహిళల భద్రత, గిరిజనుల హక్కుల పరిరక్షణ ప్రశ్నార్థకంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకత్వం పైనా కేటీఆర్ విమర్శలు సంధించారు. "రాహుల్ గాంధీ దేశ ప్రజలకు ఇస్తున్న హామీ ఇదేనా? ప్రియాంక గాంధీ దేశంలోని మహిళలకు ఇలాంటి గౌరవాన్నే కోరుకుంటున్నారా? కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రస్తావించే సమానత్వం అంటే ఇదేనా?" అంటూ ఆయన వరుస ప్రశ్నలు వేశారు. బూర్గంపాడు ఘటన కాంగ్రెస్ పార్టీ నిజస్వరూపాన్ని బయటపెట్టిందని కేటీఆర్ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధితురాలికి న్యాయం చేయాలని, దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588